నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్‌ను ఇస్తాంబుల్ చేస్తానన్న కెసిఆర్ వరదలకు నిలయంగా మార్చారు- మల్లిఖార్జున ఖర్గే

హైదరాబాద్, నవంబర్ 25:హైదరాబాద్‌ను ఇస్తాంబుల్‌గా మారుస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్ ఇక్కడి ప్రజల కలలు, ఆకాంక్షలను తుడిచిపెట్టేశారని, భాగ్యనగరాన్ని వరదలకు నిలయంగా మార్చారని విమర్శించారు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే . సికింద్రాబాద్ సనత్ నగర్, ముషీరాబాద్ నేడు కాంగ్రెస్ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,హైదరాబాద్‌లో నెహ్రూ కాలంలోనే అనేక పరిశ్రమలు వచ్చాయని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. బీహెచ్ఈఎల్ వంటి అనేక పరిశ్రమలు కాంగ్రెస్ హయాంలో వచ్చాయని తెలిపారు. హస్తం పార్టీ పెట్టిన పరిశ్రమలను మోదీ సర్కారు అమ్ముకుంటోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగంలో కాంగ్రెస్ గతంలో ఎన్నో ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. బీఆర్?ఎస్? సర్కారు 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంచిందని విమర్శించారు. కేసీఆర్, మోదీ.. పేదలను మరింత పేదలుగా చేస్తున్నారని మండిపడ్డారు.కేసీఆర్, మోదీ.. ధనవంతులకే కొమ్ము కాస్తున్నారని ఖర్గే ఆరోపించారు. కేసీఆర్ అవినీతి తెలంగాణ నుంచి ఢిల్లీకి పాకిందన్నారు. ఆప్ సర్కారుతో కేసీఆర్ కుమ్మక్కయ్యారని.. కేసీఆర్ ఆప్‌తో మద్యం స్కామ్‌లో పాలు పంచుకున్నారని చెప్పారు. కుమార్తె కోసం కేసీఆర్ మోడీతో చేతులు కలిపారని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే మోదీ, కేసీఆర్.. ఇద్దరూ అబద్ధాలే చెబుతున్నారని దుయ్యబట్టారు. ఆ ఇద్దరూ ఒక్కటే అని.. వేరు వేరు కాదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ తిరిగి ఇక్కడ అధికారంలోకి వస్తే ల్పోయిన హైదరాబాద్ వైభవాన్ని తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

హైదరాబాద్ ఆదివారం 26-11-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి:30 సంచిక:91 పేజీలు:6 వెల: రూ.1/-

మోదీ, రాహుల్ వల్ల తెలంగాణకు మేలు జరుగదు : మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి, నవంబర్ 25: ప్రధాని మోదీ, కాంగ్రెస్ లీడర్ రాహుల్ గాంధీ వల్ల తెలంగాణకు మేలు జరుగదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

మహేశ్వరం నియోజక వర్గంలోని రావిర్యాల, మోహబత్ నగర్, తుమ్మలూరు, ఎన్‌డీ తండా, కేసీ తండా, మహేశ్వరం టౌన్, బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో మంత్రి రోడ్ షోలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ వల్లనే తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని, బీజేపీ వస్తే మతం, కులం అంటు అంతరాలు పెంచి ప్రజల మధ్య చిచ్చు పెడుతారని ఆరోపించారు. తెలంగాణలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధి ఏ రాష్ట్రంలో లేదన్నారు. కరోనా, వరద సమయంలో ప్రజలు కష్టాలతో అల్లాడుతుంటే బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.

ఓట్ల కోసం ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని విమర్శించారు. నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బడంగ్‌పేట, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో ఉన్న కాలనీలను బంజారహిల్స్‌కు దీటుగా అభివృద్ధి చేయిస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మహేశ్వరం సరిహద్దులు తెలియవని అలాంటి వ్యక్తి ఓటేస్తే ఓటు విలువ పడిపోతుందని అన్నారు.

ముఖ్య మంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ మరోసారి అధికారంలోకి వస్తే గ్యాస్ రూ.400కే ఇస్తుందని, రెండు వేల ఫించన్‌ను ఐదు వేలు అందిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీపీ సునితా అంద్యానాయక్, మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, తుక్కుగూడ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, బీఆర్ఎస్ మహేశ్వరం అధ్యక్షుడు రాజు నాయక్ తదితరులు ఉన్నారు.

మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసింది

– తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్

హైదరాబాద్ నవంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ : మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు కాంగ్రెస్ పార్టీ చాలా అన్యాయం చేసిందని, ఆయనను తీవ్రంగా అవమానించిందని, తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఈ చరిత్ర గురించి కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీకి ఏ మాత్రం అవగాహన లేకపోవడం నిజంగా దురదృష్ట కరమని అన్నారు. ఆయన మనందరం అభిమానించే వ్యక్తి అని, భూమి పుత్రుడని, తన జీవితం అంతా కాంగ్రెస్ పార్టీ కోసం సేవ చేసిన అలాంటి మానవతామూర్తిని కాంగ్రెస్ పార్టీ దారుణంగా అవమానించిందని మంత్రి చెప్పారు. 1996లో సిట్టింగ్ ప్రధానిగా ఉన్న పీవీ నర్సింహారావుకు ఎంపీ టికెట్ నిరాకరించి.. కాంగ్రెస్ పార్టీ ఘోరంగా అవమానించిందని మంత్రి తెలిపారు. పీవీ మరణించినప్పుడు కనీసం 24 అక్బర్ రోడ్డులోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలోకి కూడా ఆయన భౌతిక కాయాన్ని అనుమతించకుండా అవమానించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ఈ చరిత్ర గురించి ప్రియాంకాగాంధీకి అవగాహన లేకపోవడం దారుణమని అన్నారు. పీవీ కుటుంబానికి రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు..పట్టణాలలో పబ్‌లు, వైన్ షాపులు - ఇదే కెసిఆర్ ఘనత

–కాంగ్రెస్ రావాలి.. మార్పు రావాలి
–నిరుద్యోగులకు ఉద్యోగాలు అందరికీ ఇళ్లు
–రైతుల రుణాల మాఫీ మహిళలకు రక్షణ కోసం
–తెలంగాణాలో మార్పు అవసరం
–రాష్ట్రాన్ని బీఆర్ఎస్ భ్రష్టు పట్టించింది.. ప్రజలకు అన్యాయం చేసింది
–కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలందరికీ సంక్షేమం
–ఖమ్మం రోడ్షోలో ప్రియాంక గాంధీ

ఖమ్మం, నవంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): రైతులు, మహిళలు, యువకులు శ్రమించి సాధించిన తెలంగాణాను పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ భ్రష్టు పట్టించింది. ప్రజల కలను నిర్వీర్యం చేసింది, ప్రజల చేతిలో తెలంగాణాను గుంజుకుంది అని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు, యువతకు ఉపాధి లేదు. మహిళలకు రక్షణ లేదు, ఇలాంటి బీఆర్ఎస్ ప్రభుత్వం అవసరమా? అందుకే కాంగ్రెస్ రావాలి, మార్పు రావాలి, అని ప్రియాంక నినదించారు. ఖమ్మంలో శనివారం ప్రియాంక గాంధీ రోడ్షో నిర్వహించారు.

ఈ రోడ్ షోకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతుల రుణాలు మాఫీ చేసే ప్రభుత్వం కావాలి, ఉద్యోగాలు ఇచ్చే ప్రభుత్వం కావాలి, మహిళలకు రక్షణ కల్పించే ప్రభుత్వం కావాలి, అందరికీ ఇళ్లు కట్టించే ప్రభుత్వం కావాలని, వాటిని కాంగ్రెస్ మాత్రమే సాధించగలదని ప్రియాంకా గాంధీ వివరించారు.

కాంగ్రెస్ పాలనలోని రాష్ట్రాల్లో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని, రాజస్థాన్లో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశామని, కర్ణాటకలోనూ ఉద్యోగాల భర్తీకి కృషి జరుగుతోందన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, జాబ్ కేలండర్ విడుదల చేస్తామని, ఎన్ని ఉద్యోగలను భర్తీ చేస్తున్నాం, దరఖాస్తుల ఆఖరి తేదీ, పరీక్ష తేదీ, ఫలితాల తేదీ ముందుగానే వెల్లడి చేస్తామని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు.

ఇక తెలంగాణ రాష్ట్రంలో రైతుల కష్టాలు అన్నీ ఇన్నీ కావని, అప్పులు పేరుకు పోయాయని, తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, భూమి లేని రైతులకు ఏటా రూ.12,000 ఇస్తామని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు. ఇక రైతుల భూములను తెలంగాణ ప్రభుత్వం కొల్లగొడుతోందని, భూ మాఫియా చెలరేగిపోతోందని, ఈ అక్రమాలను అడ్డుకుంటామని ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు.

ఇక మహిళలు ఎదుర్కొంటున్న కష్టాలు వర్ణనాతీతం అని, పిల్లల ఆరోగ్యం, కుటుంబ సమస్యలతో తల్లడిల్లిపోతున్నారని, గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు, వైన్ షాపులు పెరిగిపోయాయని, మహిళల ఆర్థిక ఇబ్బందులు తీర్చేందుకు నెలకు రూ.2,500లు మహిళల ఖాతాల్లో జమ చేస్తామని, పిల్లల చదువుకు ప్రతి విద్యార్థికి రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తామని, ప్రతి మండలంలో అంతర్జాతీయ పాఠశాలను ప్రారంభిస్తామన్నారు. మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామన్నారు. తెలంగాణాలో మార్పు రావాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలని ప్రియాంక గాంధీ పిలుపునిచ్చారు.

నరేంద్ర మోడీ నల్లచట్టాలు చేసి రైతులను మోసం చేస్తున్నారు

– మోడీ ప్రభుత్వానికి కేసీఆర్ అన్ని విధాలుగా సహకరిస్తున్నారు
–నేడు దొరలకు, ప్రజలకు మధ్య యుద్ధం జరుగుతోంది
–ధరణి పోర్టల్‌తో ఎమ్మెల్యేకు భూములు అప్పగిస్తున్నారు
–మొదటి క్యాబినెట్ మీటింగ్‌లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం
– కేసీఆర్ పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు

నిజామాబాద్ నవంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్). నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కేసీఆర్ అన్ని విధాలుగా సహకరిస్తున్నారని.. అక్కడ మోడీ.. ఇక్కడ కేసీఆర్ ఒకటే అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బోధన్‌లో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ నల్లచట్టాలు చేసి రైతులను మోసం చేస్తున్నారన్నారు. "నా పార్లమెంటు సభ్యత్వం రద్దు చేశారు.. నాకు ప్రభుత్వ ఇంటిని తొలగించారు'' అని అన్నారు. రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతోందని తెలిపారు. కాళేశ్వరం పేరుతో పెద్ద కుంభకోణం చేశారని మండిపడ్డారు. ధరణి పోర్టల్‌తో ఎమ్మెల్యేకు భూములు అప్పగిస్తున్నారని రాహుల్ ఆరోపించారు. రాహుల్ ఇంకా మాట్లాడుతూ... దొరలకు, ప్రజలకు మధ్య యుద్ధం జరుగుతోంన్నారు. కాళేశ్వరంలో లక్ష కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. పేదల కోసం కాంగ్రెస్ పోరాడుతుందని స్పష్టం చేశారు. మళ్ళీ అధికారంలోకి వేస్తే భూములు గుంజుకుంటారని విమర్శించారు. కేసీఆర్ చదువుకున్న పాఠశాల కాంగ్రెస్ పార్టీ కట్టిందే అని తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని ఐటీ సిటీ చేసింది కాంగ్రెస్ అని.. మెట్రో కాంగ్రెస్ హయంలోనే వచ్చిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఉన్న మంత్రులు దోపిడీదారులన్నారు. లిక్కర్ మాఫియా, భూదందా కేసీఆర్ కుటుంబంలో ఉందని దుయ్యబట్టారు. దళితబంధు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ దారి మళ్లించారని ఆరోపించారు. వచ్చేది ప్రజల ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. మొదటి క్యాబినెట్ మీటింగ్‌లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ ఏ బిల్లు పెట్టినా కేసీఆర్ మద్దుతు ఇచ్చారన్నారు. మూడు బిల్లులను తాను కళ్ళారా చూసినట్లు తెలిపారు. తెలంగణ తన సొంత ఇల్లు అని పేర్కొన్నారు. కేసీఆర్ మీద ఒక్క కేసు పెట్టలేదని.. కేసీఆర్‌కు బీజేపీ, కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని ఆరోపించారు. కేసీఆర్, బీజేపీని తరిమికొట్టాలని.. కేంద్రంలో బీజేపీని, మోడీని ఓడించాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ తెలంగాణలో, మోడీ ఢిల్లీలో రాజ్యమేలుతున్నారని అన్నారు. కారు టైరులు కాంగ్రెస్ పంచర్ చేసిందని.. బీఆర్ఎస్ గాలి తీశారని.. ఢిల్లీకి వెళ్లి మోడీని పంచరు చేస్తానని స్పష్టం చేశారు. ప్రజల తెలంగాణ తెచ్చుకుందామని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.

సాగునీటి ప్రాజెక్టులు కెసిఆర్‌కు ఎటిఎంలు -ప్రధాని మోడీ

–బీఆర్ఎస్ విముక్తి తథ్యం .. కాంగ్రెస్ స్థితి అంతే
–బీజేపీ హవా నడుస్తోంది
–దళితులకు బీఆర్ఎస్, కాంగ్రెస్ ద్రోహం
–హామీ తప్పి సీఎం కుర్చీని కేసీఆర్ కబ్జా చేశారు
–నీటి పారుదల ప్రాజెక్టులన్నీ బీఆర్ఎస్కి ఏటీఎంలే
–కేసీఆర్ కుటుంబ సభ్యుల జేబుల్లోకే ఈ డబ్బులన్నీ పోతున్నాయ్
–ఇచ్చిన మాట తప్పం.. బీజేపీతోనే సకల జనుల సౌభాగ్యం
–కామారెడ్డిలో పీఎం నరేంద్ర మోడీ

కామారెడ్డి, నవంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో అల్లాడిపోయిన తెలంగాణ ప్రజలు.. బీఆర్ఎస్ నుంచి విముక్తిని కోరుతున్నాయని, అదే విధంగా ఏడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన పాలన తీరు నుంచి విముక్తి కోరుతున్నారని, గడచిన తొమ్మిదేళ్లల్లో కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు తీరని అన్యాయం చేసిందని, అందుకే ప్రజలు ప్రతిఘటిస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగా విమర్శించారు. కామారెడ్డిలో బీజేపీ విజయ సంకల్పయాత్ర సభలో ఆయన తెలంగాణ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. నా కుటుంబ సభ్యులారా? అని ఆయన సంబోధించగానే సభికుల్లో కేరింతలు మార్మోగాయి. రామమందిరం నిర్మాణం పూర్తి కావచ్చిందనగానే సభికులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా నరేంద్ర మోడీ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆశలు అలలుగా, తరంగాలుగా ఉప్పెనలా పొంగుతున్నాయని, కేసీఆర్ చేసిన అన్యాయాన్ని ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రజలు సర్వసన్నద్ధమయ్యారని, బీఆర్ఎస్ నుంచి విముక్తి కోసం పెద్ద ఆశలు పెట్టుకున్నారని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ప్రస్తుతం తెలంగాణాలో బీజేపీ గాలి వీస్తోందని, రైతులు, మహిళలు, యువకులు, మహిళలు, బడుగు బలహీన వర్గాలు, దళితుల ఆశలను నెరవేర్చేందుకు సకల జనుల వికాస తెలంగాణ కోసం బీజేపీ కృషి చేస్తోందన్నారు.

బీఆర్ఎస్ అధినేత ఎన్నో హామీలు ఇచ్చారని, కానీ ఒక్కటీ నెరవేర్చ లేదని, కానీ బీజేపీ ఏమి చెప్తుందో.. అదే చేస్తుంది, 370 ఆర్టికల్ , మహిళలకు 33 శాతం రిజర్వేషన్, సైనికులకు ఒన్ మేన్ ఒన్ పెన్షన్, రైతులకు ఒకటిన్నర రెట్ల కనీస మద్దతు ధర చెల్లిస్తామని హామీ ఇచ్చాం, నెరవేర్చాం, అలాగే తెలంగాణ ప్రజలకు ఆదివాసీ కేంద్ర విశ్వవిద్యాలయం, పసుపు బోర్డు ఏర్పాటు హామీ ఇచ్చాం ..నెరవేర్చాం అని ప్రధాని నరేంద్ర మోడీ వివరించారు. ఒక కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలు దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్నాయని, ఈ టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే దళితులను సీఎంగా చేస్తామని హామీ ఇచ్చి.. ఎన్నికల తరువాత సీఎం కుర్చీని కేసీఆర్ కబ్జా చేశారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు.

బీజేపీ బీసీలకు ప్రాధాన్యం ఇస్తోందని, కేంద్ర మంత్రులుగా, కడకు ప్రధానిగా బీసీనే ఎంచుకుందని, తెలంగాణ సీఎం పదవిని బీసీలకే ఇస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఇక తెలంగాణాలో మాదిగలకు తీరని అన్యాయం జరిగిందని, ఈ అన్యాయాన్ని అడ్డుకుంటామని, ఇప్పటికే మాదిగల సమస్య పరిష్కారానికి ఓ కమిటీ వేశామని, సుప్రీం కోర్టులోనూ తగిన చర్యలు తీసుకొంటున్నామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.

ఇక రైతులకు కేసీఆర్ దగా చేస్తున్నారని, తనకు డబ్బులు అవసరమైనప్పుడు సాగునీటి ప్రాజెక్టులను తెరమీదకు తీసుకు వచ్చి లక్షల కోట్లు దోచుకొంటున్నారని నరేంద్ర మోదీ ఆరోపించారు. సాగునీటి ప్రాజెక్టుల్ని ఏటీఎంలుగా వాడుకుని తమ కుటుంబ సభ్యుల జేబుల్లోకి వేస్తున్నారని నరేంద్ర మోదీ ఆరోపించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు వెనకాడటం లేదని, రైతులకు ప్రధాని యోజనాలో తెలంగాణా రాష్ట్రంలోని 40 లక్షల మందికి డబ్బులు వేస్తున్నామని, కామారెడ్డిలో లక్షన్నరమంది రైతులకు రూ.400 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ను సాగనంపటానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.

అనేక సమస్యలను పరిష్కరించాను.. అభివృద్ధి చేశాను : మంత్రి తలసాని

హైదరాబాద్, నవంబర్ 25: సనత్ నగర్ నియోజకవర్గంలో అనేక సమస్యలను పరిష్కరించాను.. అభివృద్ధి చేశాను.. తనకే ఓటు వేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అభ్యర్థించారు. బేగంపేట, అమీర్‌పేట డివిజన్‌లలో మంత్రి తలసాని ఇవాళ ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సనత్ నగర్ నియోజకవర్గంలో 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధిని తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేశామని తెలిపారు. తన కంటే ముందు గెలిచిన వారు ముఖ్యమంత్రి, కేంద్రమంత్రిగా ఉండి కూడా ఎలాంటి అభివృద్ధి చేయలేదని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో రూ. 1400 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేశానని స్పష్టం చేశారు. మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రజలకు హామీ ఇచ్చారు.

ఎయిర్ ఇండియాను మూసేసినోడు షుగర్ ఫ్యాక్టరీని తెరుస్తాడా-అమిత్ షా పై కవిత మండిపాటు

నిజామాబాద్, నవంబర్ 25: కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన పేరు అమిత్ షా కాదని, అబద్ధాల బాద్ షాగా మార్చుకోవాలని సూచించారు. కోరుట్లకు వచ్చి షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని అమిత్ షా అన్నారని, ఎయిర్ ఇండియా వంటి పెద్దపెద్ద ప్రభుత్వ రంగ సంస్థలను మూసేసిన బీజేపీ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తదటా అని ఎద్దేవా చేశారు. బోధన్ షుగర్ ఫ్యాకర్టీని ముంచిందే బీజేపీ మాజీ ఎంపీ గోకరాజు గంగ రాజు అని, కోర్టుల్లో కేసులు వేసి అనేక ఇబ్బందులు పెట్టారని విమర్శించారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా కోరుట్ల టౌన్‌లో నిర్వహించిన రోడ్ షోలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌తో కలిసి కవిత ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఢిల్లీ నుంచి ప్రధాని మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ వంటి వాళ్లు బయటి వచ్చి కుటుంబ పాలన గురించి మాట్లాడుతున్నారని, తమది నలుగురితో కూడిన కుటుంబం కాదని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలతో కూడిన కుటుంబమని తేల్చిచెప్పారు. తెలంగాణ కుటుంబంలోకి వచ్చి ఆ నాయకులు వైరుధ్యాలు సృష్టించలేరని, గొడవపెట్టలేరని సూచించారు. కాంగ్రెస్ హయాంలో ఎప్పుడూ అల్లర్లు జరిగేవని, గత పదేళ్లో ఎటాంటి అల్లర్లు లేకుండా సీఎం కేసీఆర్ పరిపాలన చేశారన్నారు. మనం అభివృద్ధి వైపు ఉందామా లేదా అరాచకం వైపు ఉందామా ? అన్నది తేల్చుకోవాలని ప్రజలను కోరారు.

కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చెప్పింది ఎప్పుడూ చేయలేదని, కాబట్టి ఆ రెండు పార్టీల మాటలను నమ్మి మోసపోవద్దని కోరారు. వాట్సప్ లో ఆ పార్టీలు అనేక దుష్ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వనన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, 2 లక్షల 32 వేల ఉద్యోగాలను ప్రకటించామని, 1.6 లక్షల ఉద్యోగాలు ఇప్పటికే భర్తీ అయ్యాయని గుర్తు చేశారు. న్యూయార్క్ ఎలా ఉందో హైదరాబాద్ అలా అయ్యిందని, పెద్ద పెద్ద బహుళజాతి కంపెనీలు హైదరాబాద్ కు వస్తున్నాయని, ప్రైవేటు రంగంలో దాదాపు 30 లక్షల మందికి ఉద్యోగాలను కల్పించామని చెప్పారు. ప్రజల్లో ఉండి ప్రజల కోసం నిర్విరామంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్‌కు మద్ధతివ్వాలని పిలుపునిచ్చారు.

కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉప్పు, పప్పు, మంచినూనె, ఉల్లిగడ్డ వంటి అన్ని నిత్యవసర సరుకుల ధరలు పెరిగాయని విమర్శించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం రూ. 2 వేల పెన్షన్ ఇస్తుంటే అందులో రూ. 1200 గ్యాస్ సిలిండర్ కే పోతున్నాయని, కాబట్టి గ్యాస్ సిలిండర్ ధర భారాన్ని తగ్గించడానికి సీఎం కేసీఆర్ రూ. 400 కే అందించాలని నిర్ణయించారని తెలిపారు. ఎన్ని సార్లు సీఎం కేసీఆర్ డిమాండ్ చేసినా కేంద్ర ప్రభుత్వం తగ్గించలేదని, దాంతో తామే తగ్గించి పేదలపై భారం తగ్గించాలని నిర్ణయించామని స్పష్టం చేశారు. కోరుట్లలో వెయ్యి ఫ్లాట్లను ఇస్తామని, ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఇళ్ల నిర్మాణం కోసం గృహలక్ష్మి కింద రూ. 3 లక్షలు ఇస్తామని చెప్పారు. కారు గుర్తుకు ఓటేసి సంజయ్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ఏవోబీలో టిప్పర్ బోల్తా.. ఐదుగురు కార్మికులు మృతి .. మరో 10 మందికి గాయాలు

అమరావతి, నవంబర్ 25: ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దులోని కటాఫ్ ఏరియా హంతల్‌గూడ ఘాట్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు కార్మికులు మృత్యువాత పడ్డారు. అల్లూరి జిల్లా సరిహద్దులోని చిత్రకొండ నుంచి జడంబోకు సిమెంట్ లోడు, ఇనుప రాడ్లతో వెళ్తున్నారు.

ప్రమాద సమయంలో టిప్పర్‌పై 16 మంది కూలీలు కూడా ఉన్నారు. ఘాట్ రోడ్డు వద్ద టిప్పర్ అదుపుతప్పి బోల్తా పడగా ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు, బీఎస్ఎఫ్ జవాన్లు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను బయటకు తీసి జోడాంబో ఆసుపత్రికి తరలించారు. బాధితులు నవరంగపూర్ జిల్లాకు చెందిన వ్యక్తులుగా గుర్తించారు.

నేటి కందం- నేటికి అందం

తీయని రాజ్యాంగమ్మును
ఖాయమ్ముగ ప్రజల కిడిన కమ్మని దినమున్
ధీయుతులగు జనులందరు
న్యాయ దినోత్సవ మనంగనగు వ్రతదీక్షన్ ..

(నవంబరు 26 జాతీయ న్యాయ దినం
Nov 26 : National Law Day)

-రాధశ్రీ
సెల్:9494481210

ఉప్పు తింటే అనారోగ్య ఉపద్రవమే?!

'అన్ని వేసి చూడు నన్ను వేసి చూడు' అంటూ గర్వంగా సవాళు విసురుతుంది వంటలో వాడే ఉప్పు. వంటల్లో వాడే ఉప్పు లేదా లవణాన్ని రసాయనికంగా 'సోడియం క్లోరైడ్' అని పిలుస్తాం. దీనినే టేబుల్ సాల్ట్ అని కూడా ముద్దుగా పిలవడం జరుగుతోంది. అన్ని రకాల కూరల్లో ఉప్పు వాడడం తప్పనిసరి అని మనకు తెలుసు. చాలా మందికి ఉప్పు తగ్గితే ముద్ద దిగదు. కూరలకు రుచిని జోడిస్తుంది లవణం. మనం తినే ఆహార పదార్థాల్లో కూడా ఉప్పు ఉంటుందని తెలుసుకోవాలి. మనం తినే వివిధ ఆహార పదార్థాల్లో ఉప్పు అధికంగా ఉన్న వాటిని గుర్తు పట్టగలగాలి.

ఉప్పు వినియోగ పరిమితులు:

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సిఫార్సు ప్రకారం ప్రతి రోజు ఒక్కొక్కరు 5 గ్రామ్‌లకు మించకుండా లవణాన్ని వినియోగించుకోవాలి. ప్రపంచ మానవాళి సగటున రోజుకు తలసరి 10.8 గ్రాముల వరకు ఉప్పును వాడుతున్నట్లు తేలింది. భారతీయ పురుషులు సగటున రోజుకు 8.9 గ్రాములు, మహిళలు 7.1 గ్రాములు తింటున్నారని అధ్యయనాలు వివరిస్తున్నాయి. అమెజాన్ అడవుల్లో నివసించే 'యనోమమీ' జాతి పౌర సమాజం తమ వంటల్లో ఉప్పును ప్రత్యేకంగా వాడనప్పటికీ లేదా రోజుకు 1 గ్రామ్ కన్న తక్కువ వినియోగించినప్పటికీ వారి ఆరోగ్యం బ్రహ్మాండంగా ఉందని తేలింది. సలాడ్స్, పండ్ల ముక్కలు, ఉడికించిన కూరగాయల ముక్కలకు ఉప్పును చల్లరాదు. కూరలు, పెరుగన్నంలో లవణం వాడకపోతే లేదా అతి తక్కువగా వాడితో మంచిది. వంటల్లో క్రమంగా ఉప్పు వినియోగాన్ని తగ్గించడంతో మంచిది. పాపడ్స్, సాసులు, కెచప్‌లు, సాల్టెడ్ బిస్కెట్లు, పచ్చళ్లలో అధిక శాతం ఉప్పు ఉంటుందని గమనించాలి. బేకింగ్ సోడా, బేకింగ్ పౌడర్, మోనో సోడియం గ్లుటమేట్ లాంటి పదార్థాల్లో కూడా సోడియం ఉన్నందున వాటి వాడకాన్ని కూడా తగ్గించాలి. చపాతీ, రైస్ తయారీలో ఉప్పును వాడరాదు.

ఉప్పుతో రోగాల పుట్టలు:

ఉప్పును అధికంగా వాడే అలవాటు ఉన్న వారిలో మూత్రపిండాల్లో రాళ్లు, బోలు ఎముకల వ్యాధి, మెదడు, రక్తనాళాలు, వ్యాధినిరోధకశక్తి లాంటి తీవ్ర అనారోగ్యాలు కలుగుతాయి. అధిక లవణం వినియోగించడం వల్ల సాలీనా 5 మిలియన్ల మరణాలు నమోదు అవుతున్నట్లు తేలింది. అవసరం కన్న ఉప్పును అధికంగా తీసుకునే వ్యక్తులకు బిపీ, గుండె జబ్బులు వస్తాయి. చిన్న పిల్లలు తినేచిప్స్ లాంటి ప్యాకెట్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్, నూడుల్స్ వల్ల స్థూలకాయం ఆవహిస్తున్నది. శరీరంలో ఉప్పు పెరిగితే జీవక్రియ మందగించి దేహంలో కొవ్వు, బరువు పెరుగుతాయి. ఉప్పును దినసరి 5 గ్రామ్‌లు వాడితే బిపీ, గుండె జబ్బులు తగ్గుతాయి. భారతీయుల మరణాల్లో 28.1 శాతం వరకు గుండె సంబంధ వ్యాధులతో జరుగుతున్నట్లు తేలింది. గుండె సంబంధ రోగాలకు ప్రధాన కారణం బిపీ అని, ఉప్పు అధికంగా తీసుకున్నట్లైతే ఈ అనారోగ్యాలు పెరుగుతాయని తెలుసుకోవాలి.

ఉప్పుకు ప్రత్యామ్నాయ మార్గాలు:

సాధారణ ఉప్పుతో పాటు పొటాషియం క్లోరైడ్‌ను కలిపి వాడడం కూడా ఉత్తమ మార్గమని పలు పరిశోధనలు రుజువు చేస్తున్నాయి. సాధారణ లవణం అనగా సోడియం క్లోరైడ్ 75 శాతం, పొటాషియం క్లోరైడ్ 25 శాతం కలిపి వాడడంతో పలు అనారోగ్యాలు దూరం అవుతాయి. ఓఆర్ఎస్ మిశ్రమంలో కూడా 60 : 40 నిష్పత్తిలో ఉప్పు, పొటాషియం క్లోరైడ్ వాడుతున్నారు. ఉప్పును పూర్తిగా తగ్గించినా ప్రమాదమే అని గమనించాలి. వృద్ధులు ఉప్పు వినియోగం పట్ల వైద్యుల సలహాలు పాటించాలి. బిపీ రుగ్మతతో బాధ పడే జనులు ఉప్పు వాడకం పట్ల తగు జాగ్రత్తగా ఉండాలి. రోజుకు 8 – 10 గ్లాసుల నీరు తాగినపుడు కూడా అధిక సోడియం శరీరం నుంచి బయట పడుతుంది. దినసరి 5 గ్రామ్‌ల లవణాన్ని తీసుకునే వారిలో బిపీ 25 శాతం తగ్గుతుందని తెలుసుకోవాలి.

ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు ప్రకారం రోజుకు 5 గ్రామ్స్ తీసుకోవలసిన ఉప్పును భారతీయులు 8.0 గ్రామ్‌లు తీసుకుంటూ పలు తీవ్ర అనారోగ్యాల వలయంలో చిక్కుక్కుంటున్నారు. భారతీయ ఉద్యోగులు, పొగాకు అలవాటు ఉన్న వారిలో ఉప్పు వాడకం అధికంగా ఉన్నట్లు తేలడం మనకు హెచ్చరిక కావాలి. అధిక ఉప్పు ప్రాణాంతకమని, ఉప్పును అదుపులో పెడితేనే అనారోగ్య తిప్పలు తొలుగుతుందని జ్ఞానోదయం కావాలి. తెలిసి కూడా లవణాన్ని అధికంగా వాడితే ప్రాణాంతకంగా మారుతుందని గమనించాలి. ఉప్పును పరిమితంగా వాడుతూ, ఆరోగ్యాన్ని మన చేతుల్లో నియంత్రించుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

శుక్రవారం మొదలైన ఓట్ ఫ్రమ్ హోమ్

–శుక్రవారం ఓటు హక్కు వినియోగించుకున్న 182 మంది.

సంగారెడ్డి, నవంబర్ 25: (నేటినిజం ప్రతినిధి):జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియ శుక్రవారం నుండి మొదలైందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు.

జిల్లాలోని ఐదు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో ఇంటి నుంచి ఓటు స్వీకరించే ప్రక్రియ ద్వారా శుక్రవారం 182 మంది అర్హులైన వయో వృద్ధులు, దివ్యంగులైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో 200 మంది అర్హులైన వయోవృద్ధులు, పిడబ్ల్యుడి ఓటర్లలో 182 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు.

సంగారెడ్డి నియోజకవర్గంలో 62 మంది, అందోల్ నియోజక వర్గం లో 41 మంది, నారాయణఖేడ్ నియోజక వర్గంలో 13 మంది, జహీరాబాద్ నియోజకవర్గం లో 12 మంది, పటాన్చెరువు నియోజకవర్గం లో 54 మంది పి డబ్ల్యూడి మరియు 80 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ఓటరు గోప్యత పాటించే విధంగా అవసరమైన చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు.

నీలం మధు సమక్షంలో బీఎస్పీ పార్టీలో చేరికలు.

సంగారెడ్డి, నవంబర్ 25: (నేటినిజం ప్రతినిధి):పటాన్చెరు నియోజకవర్గం బీఎస్పి పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ సమక్షం లో బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియాలో నివసించే ఉత్తర ప్రదేశ్,ఒరిస్సా, బీహార్ కి చెందిన 50 మంది ఉమ్మడిగా బీఎస్పి పార్టీలో చేరారు.

నీలం మధు ముదిరాజ్ వారికీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఇన్ని ఏళ్లలో మా సమస్యల గురించి,మా గురించి ఎవరు పట్టించుకోలేదు అని మేమంతా కలిసికట్టుగా నీలం మధు ముదిరాజ్ ఏనుగు గుర్తుకే ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు.

వైద్యుల నిర్లక్ష్యంతో బాలింత మృతి

అమరావతి, నవంబర్ 25: ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా జబీన్ అనే 26 ఏళ్ళ బాలింత మృతి చెందిందని ఆరోపిస్తూ కుటుంబ సభ్యులు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండల కేంద్రంలోని బ్యాటరీ అంజాద్ తన కుమార్తె జబీన్ కాన్పు నిమిత్తం స్థానిక ఆనువత్రికి తీసుకెళ్లారు.

అయితే వైద్యులు నిర్లక్ష్యం వహిస్తూ రావడంతో తమ కుమార్తె మృతి చెందిందని వాపోయాడు. కేవలం వైద్యుల నిర్లక్ష్యంతోనే తన కుమార్తె మృతి చెందిందని ఆరోపించారు. కుటుంబ సభ్యులతో కలిసి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. దీంతో కదిరి–గోరంట్ల మధ్య, అదేవిధంగా కదిరి–హిందూపురం మధ్య ఇంకా గోరంట్ల–బెంగళూరు మధ్య రవాణా స్తంభించింది. గోరంట్ల పోలీసులు సంఘటన గురించి తెలుసుకుని, బాధితులను కలిసి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు.

తిరుమల మెట్లదారిలో గుండెపోటు .. ఇంటెలిజెన్స్ డీఎస్పీ కృపాకర్ హఠాన్మరణం



తిరుపతి, నవంబర్ 25:తిరుమలలో ఇంటెలిజెన్స్ డీఎస్పీ కృపాకర్ హఠాన్మరణం చెందారు. మెట్ల దారిలో వెళుతుండగా గుండెపోటుకు గురై కుప్ప కూలారు. ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగానే కన్నుమూశారు. ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించేందుకు కృపాకర్ తిరుమల చేరుకున్నారు.మెట్ల దారిలో సెక్యూరిటీ ఏర్పాట్లు పర్యవేక్షించడంతో పాటు శ్రీవారిని దర్శించుకోవాలని భావించారు. మెట్ల దారి గుండా పైకి వెళుతుండగా 1,805 మెట్టు దగ్గర అస్వస్థతకు గురయ్యారు. గుండెలో నొప్పితో కుప్పకూలారు. డీఎస్పీ కృపాకర్ వయస్సు 59 సంవత్సరాలు.. ఆయన స్వస్థలం ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ దగ్గర్లోని పోరంకి .రు. కృపాకర్ మరణ వార్తను ఆయన కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

కాంగ్రెస్, బీఆరెఎస్‌ల ధన ప్రవాహం బిజెపి గెలుపును ఆపలేదు

–ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్

రంగారెడ్డి: నవంబర్ 25(ఎక్స్ ప్రెస్ న్యూస్); కాంగ్రెస్, బీఆరెఎస్ ల ధన ప్రవాహం బిజెపి గెలుపును ఆపలేదని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలోని జె ఎన్ ఎన్ యు ఆర్ ఎం కాలనీ, అబ్దుల్లాపూర్ మెట్, పిగ్లీపూర్, కొత్త గూడ క్రాస్ రోడ్, బాట సింగారం, జాఫర్ గూడ, మజీద్ పూర్, గుంతపల్లి, అనాజ్ పూర్, ధర్మన్నగూడ, గండి చెరువు, లష్కర్ గూడ, ఇనాంగూడ గ్రామాల్లో ఇంటింటికి బిజెపి నినాదంతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బూర నర్సయ్య మాట్లాడుతూ నకిలీ సర్వేలు, తప్పుడు ప్రచారాలలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటీ పడుతున్నాయని, అబద్ధాలతో, సామాజిక మాధ్యమాల్లో పెయిడ్ ప్రమోషన్లతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఇటువంటి ప్రచారాలకు, అలవికాని పథకాల ప్రలోభాలకు ప్రజలు గురికావొద్దని తెలిపారు. తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని అన్నారు. నోముల దయానంద్ గౌడ్ సౌమ్యుడు, గుణవంతుడు, దాయాగుణం కలిగిన నేత అని, ఇటువంటి నేతను గెలిపించుకోవడం మన కర్తవ్యం అని తెలిపారు. అనంతరం దయానంద్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి పుంజుకుందని, ప్రతి గ్రామంలో బిజెపికి బ్రహ్మ రథం పడుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల నాయకులను, కార్యకర్తలను, క్యాడర్ ను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. ప్రతిరోజు పూర్తి స్థాయిలో బూత్ స్థాయి కార్యకర్తలతో కలిసి ప్రజల్లో ఉన్నామని, వారందరి ఆశీర్వాదం తనకు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బోసుపల్లి ప్రతాప్, అర్జున్ రెడ్డి, జంగమయ్య గౌడ్, పాపయ్య గౌడ్, బలిజగూడ సర్పంచ్ వీరాస్వామి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రమాదేవి, బొడిగె గోవర్ధన్, నల్లవెల్లి సర్పంచ్ దేరంగుల రాజు, నిట్టు శ్రీశైలం, యాదగిరి, మండల అధ్యక్షురాలు సురేఖ, మీనాక్షి యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్ సాయి, యువమోర్చా ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఐఎం పార్టీకి ఓటమి భయం పట్టుకుంది

–పోలీసులు ఎంఐఎం తొత్తులుగా మారారు

–ఓల్డ్ మలక్‌పేట్ పాదయాత్రలో కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్

హైదరాబాద్: నవంబర్ 25(ఎక్స్ ప్రెస్ న్యూస్);ఎంఐఎం పార్టీకి ఓటమి భయం పట్టుకుందని, దాంతోనే పోలీసులను అడ్డం పెట్టి గెలివాలనే కుట్ర చేస్తున్నారని మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ ఆరోపించారు. శుక్రవారం ఓల్డ్ మలక్ పేట్ డివిజన్ లోని శంకర్ నగర్, రానిభాగ్, రేస్ కోర్స్ రోడ్డు, దోభీగల్లీ, పక్కిర్ గల్లీ, విజయ్ నగర్, చీమెనే బడా, ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించారు. డివిజన్ లో కొత్త రోడ్లు కూడా వేయలేని పరిస్థితులలో ఎంఐఎం ఎమ్మెల్యే వున్నారని, ఎంఐఎం పార్టీకి పేదల ఓట్లు కావాలి కానీ వాళ్ళ అభివృద్ధి మాత్రం వద్దని అనుకుంటున్నారని, తమను పట్టించుకోవడం లేదని ప్రజలు షేక్ అక్బర్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ పేద విద్యార్థులు చదుకోవడానికి స్కూల్ లేదు, వర్షాకాలంలో ఎప్పుడు వర్షం నీరు ఇళ్లలోకి వస్తుందోనని ప్రజలు ఆందోళనలో వున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఎంఐఎం ఎమ్మెల్యేలు తట్టుకోలేక తమ ప్రచారానికి అడ్డంకులు సృష్టిస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా మలక్ పేట్ లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ షకిల్, నాయకులు రాజశేఖర్ రెడ్డి, బాబు శ్రీను, జాఫర్, రాధిక తదితరులు పాల్గొన్నారు. పాదయాత్ర అనంతరం అక్కబార్బాగ్ లోని మజీద్ లో ప్రార్థనలు చేశారు.

అందరి సహకారంతో దూసుకువెలుతున్న లంకా దాసరి శ్రీనాథ్..

హైదరాబాద్ నవంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అంబర్ పేట నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థి గా జై భీమ్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు లంకా దాసరి శ్రీనాథ్ అన్ని పార్టీలకు దీటుగా ప్రచారం లో దూసుకు పూతున్నారు.. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తన సేవా సమితి నుండి పోటీ చేస్తున్న నాకు నియోజక వర్గ ప్రజల అండదండలతో ముందుకు సాగుతూన్నానని కాగా వివిధ ప్రజా సంఘాలు,బస్తీ కమిటీలు,కుల సంఘాల సహాయ సహకారాలతో పోటీలో ఉన్నానని వీరందరి ఆశీర్వాదాలతో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించలాని,నియోజకవర్గంలో బీద బడుగు ప్రజల సంక్షేమమే నా ప్రథమ లక్ష్యం అని నిరంతరం అందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలే నా సమస్యలుగా భావించి తీరుస్తానన్నారు.

గౌడ సంఘ ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన మంత్రి హరీష్ రావు

సంగారెడ్డి నవంబర్ 23(నేటి నిజం ప్రతినిధి) సంగారెడ్డి కంది సమీపంలోని ఎస్.ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో గురువారం రోజు న జరిగిన గౌడ సంఘ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి హరీష్ రావు.

ఈ గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో హరీష్ రావు మాట్లాడుతూ ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా గీత కార్మికుల కోసం 55 కోట్లు ఖర్చు పెట్టామని,

రాబోయే కాలంలో సంగారెడ్డి జిల్లాలో కూడా సిద్దిపేట తరహాలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో కూడా గీత కార్మికుల కోసం మంచి కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని గౌడ కులస్తులకు తెలిపారు.

అలాగే అర్హతలు ఉన్న ప్రతి ఒక్క గీత కార్మికునికి ఒక లూనాను, దళిత బంధు,బీసీ బందు మరియు గీత కార్మికులకు రుణం కూడా ఏర్పాటు చేస్తామని మాట్లాడారు.

గత ప్రభుత్వంలో ఒక కల్లు దుకాణం ఏర్పాటు చేయాలి అంటే ఎక్సైజ్ శాఖలకు ముడుపులు ఇచ్చే పరిస్థితి ఉండేది.

కె.సి.ఆర్ ప్రభుత్వం వచ్చాక ఎక్సైజ్ శాఖకు అటువంటి ముడుపులు ఇచ్చే పరిస్థితి లేదని, అలాగే ఎక్సైజ్ శాఖ సిబ్బంది కల్లు దుకాణాల వైపు చూడకుండా మొత్తం ఆన్లైన్లో మీ కల్లు దుకాణాలను రెన్యువల్ చేసుకునే విధంగా కేసీఆర్ ప్రభుత్వం చొరవ చూసుకుందని మంత్రి హరీష్ రావు మాట్లాడారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో కె.సి ఆర్ ప్రభుత్వం గౌడ కులస్తులకు మద్యం దుకాణాలకు 15% రిజర్వేషన్ కల్పించామని మాట్లాడారు.

చివరిగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ప్రజల్లో ఉన్న వ్యక్తికి ఓటేస్తారా లేక ప్రజల్లో లేకున్న వ్యక్తికి ఓటేస్తారా మీరే నిర్ణయించుకోండి అని గౌడ సంఘాలను కోరారు.

సంగారెడ్డి జిల్లాలో ఉన్న గౌడ కులస్తులు అందరూ చింతా ప్రభాకర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి అని గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో గౌడ సంఘాల ను కోరారు.

ఈ గౌడ కుల సంఘఆత్మీయ సమ్మేళనం లో భాగంగా మంత్రి హరీష్ రావు తో పాటు సంగారెడ్డి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి చింతా ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘ అధ్యక్షుడు లక్ష్మణరావు, సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ నాగరాజు గౌడ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా బి.ఆర్.ఎస్ కోఆర్డినేటర్ మాణిక్యం తోపాటు సంగారెడ్డి జిల్లాలో ఉన్న గౌడ్ ల సంఘం అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

భానుర్ గ్రామం లో ప్రచారం నిర్వహించిన నీలం మధు ముదిరాజ్.

సంగారెడ్డి, నవంబర్ 25: (నేటినిజం ప్రతినిధి): పటాన్చెరు నియోజకవర్గం బీఎస్పీ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ భానుర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారుమంగళహారతులతో స్వాగతం పలికిన మహిళలు ఈ సందర్భంగా పటాన్చెరు నియోజకవర్గ బీఎస్పి పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ నేను మీ ఇంటి బిడ్డని అని నవంబర్ 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటు వేసి తనని ఆశీర్వదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీఎస్పి పార్టీ నాయకులు, ఎన్ఏంఆర్ యువసేన సభ్యులు, నీలం మధు ముదిరాజ్ అభిమానులు పాల్గొన్నారు

అందరికీ రాజ్యాంగ ఫలాలు అందజేయడానికి న్యాయ సేవాసంస్థ కృషి

– ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అబ్దుల్ జావిద్ పాషా

ఖమ్మం, నవంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): భారత రాజ్యాంగం ప్రసాదించిన హక్కులు అందరికీ న్యాయస్థానాల ద్వారా అందించడానికి 'ఉచిత న్యాయ సహాయం' ద్వారా న్యాయ సేవా సంస్థలు కృషి చేస్తున్నాయని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అబ్దుల్ జావిద్ పాషా అన్నారు. ఖమ్మంలోని మానేరులా కాలేజీలో శనివారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం అంశంపై నిర్వహించిన సెమినార్లో ఆయన మాట్లాడారు. అందరికీ అందుబాటులో న్యాయం అనే దృక్పథంతో న్యాయ సేవా సంస్థలు పనిచేస్తున్నాయని, దేశంలో అధిక సంఖ్యలో ఉన్న మహిళలు, పిల్లలు, షెడ్యూల్ కుల, షెడ్యూల్ తెగ వారు ఉచిత న్యాయ సహాయానికి అర్హులు అన్నారు. ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలి పరిపాలన ఎలా సాగాలనే విషయాలను రాజ్యాంగం నిర్దేశించిందని...భారత రాజ్యాంగంతోనే మనందరికీ రక్షణ అని అన్నారు.

భారత రాజ్యాంగం, న్యాయ సేవా సంస్థలపై నిర్వహించిన వ్యాసరచన, వ్యక్తిత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు

తంగిరాల జయప్రకాష్, జి.రత్నాంబ, మమ్మద్ ఖాన్ పఠాన్, విజయ్ బాబు, శ్రీనివాసరావు, శ్రావణి, సీనియర్ న్యాయవాది నామవరపు శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

హార్బర్ అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం అందజేసిన పవన్ కల్యాణ్

అమరావతి, నవంబర్ 25: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉదారతను చాటుకున్నారు. ఇటీవల ఫిషింగ్ హార్బర్ అగ్ని ప్రమాదంలో బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు ఒక్కొక్కరికి 50వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు జనసేన పవన్ కల్యాణ్.

శుక్రవారం విశాఖలో పర్యటించిన పవన్ ఈ సందర్భంగా మత్స్య కారులకు ఆర్థిక సాయం అందించారు. అనంతరం విశాఖలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు

వైసీపీతో సహా మిగిలిన రాజకీయ పార్టీల్లా నేను ఎప్పుడు మత్స్యకారులను ఓట్ బ్యాంకులా చూడలేదు. మీరు నాకు అన్నతమ్ముడి లాంటి వాడిని. మీకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటాను. తెలంగాణలో బీజేపీ, జనసేన ఎన్నికల్లో సమిష్టిగా వెళితున్నాయి. సీరియస్ కేంపైన్ ఆపి మీ కష్టంలో ఉన్నారనివచ్చాను. ఇక మిగిలింది నాలుగు నెలలు భరిద్దాం. ఛాన్స్ తీసుకో కూడదనే త్రిముఖ పోటీకి అంగీకరించడం లేదు. తక్కువ ఓట్లు తేడాతో ఒడిపోయాం అనే మాట వద్దు. కనీసం 25వేల ఓట్లతో గెలిచి నిరూపించాలి..ప్రభుత్వాన్ని అంకుశంతో గుచ్చకపోతే మత్స్యకారులకు న్యాయం జరగదు. నేను ఇచ్చే పరిహారం మీ కష్టం తీరుస్తుందని కాదు.. ప్రభుత్వంను కదిలించేందుకే పరిహారం ప్రకటించాను. హార్బర్లో ప్రమాదానికి చీకటి గ్యాంగ్స్ ఎక్కువయ్యాయి అనే సమాచారం ఉంది. ప్రస్తుతం ఉన్నది రూపాయి పావలా ప్రభుత్వం.. ఐదేళ్ల కాలంలో హార్బర్లో లైట్లు వేయలేకపోయారు?.ఇక ఆధునికీకరణ మాట ఎక్కడా.. ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం ఎన్ని హార్బర్లు కట్టింది?. కేంద్రం నుంచి వచ్చిన నిధులు ఏమయ్యాయని వైసీపీ నేతలను నిలదీయండి. ఎప్పుడు ఆంధ్రాకి.. వైజాగ్ వద్దామన్నా ఈ ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోంది. పాలన మీద నమ్మకం ఉంటే ఎందుకు జనసేనను చూసి భయపడుతున్నారు. కాలిపోయిన బోట్లకు ప్రకటించిన పరిహారం పూర్తిగా చేరడం లేదు

దానికి ఎవరు సమాధానం చెప్పాలి. జగన్మోహన్ రెడ్డి సర్క్యూట్ హౌస్ వదిలేసి విలాసవంత మైన బిల్డింగ్‌లు ఎందుకు? ఆ పెట్టుబడితో ఒక హార్బర్ కట్టొచ్చు కదా. కుళ్లును కడిగేసేందుకు నేను సిద్ధం?. అందుకు మీ సహకారం కావాలి. మనస్ఫూర్తిగా నన్ను నమ్మండి బాధ్యత తీసుకుని పని చేస్తాను. నంవద జగన్‌గారి కుటుంబానికి కాదు.. అందరికీ చేరాలి. నేను మత్స్యకారులకు అందజేసిన పరిహారం ఎవరి నుంచి దోచింది కాదు.. పార్టీ విరాళాలు రూపంలో వచ్చినవే. జనసేన, టీడీపీ ప్రభుత్వం రాబోతోంది. .వైసీపీ మహమ్మారిని తరిమేద్దాం' అని పవన్ పిలుపు నిచ్చారు

జనసేనానికి మత్స్యకారుల జేజేలు

హార్బర్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన మత్స్యకార సోదరులకు అండగా నిలిచేందుకు విశాఖ వచ్చిన పవన్ కళ్యాణ్ పర్యటన ఆద్యంతం ఉత్కంఠ మధ్య సాగింది. షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం రెండు గంటలకు విశాఖ చేరుకోవాల్సి ఉండగా.. అనూహ్యంగా ఆయన రావాల్సిన విమానం రద్దు అయ్యింది. పర్యటన కూడా రద్దు అవుతుందన్న పుకార్లు హల్ చల్ చేశాయి.

అయితే మరొక ప్రత్యేక విమానంలో బయలుదేరి సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో విశాఖ చేరుకున్నారు. విమానాశ్రయంలో పార్టీ నాయకుల ఘన స్వాగతం అనంతరం అక్కడి నుంచి బయలుదేరి పోర్టు రోడ్డు మీదుగా హార్బర్ కి చేరుకున్నారు. తమకు అండగా పవన్ కళ్యాణ్ వస్తున్న విషయం తెలుసుకున్న మత్స్యకార సోదరులు, మహిళలు పెద్ద ఎత్తున హార్బర్ కి చేరుకున్నారు. పవన్ కళ్యాణ్ కి జయ జయ ధ్వానాలతో స్వాగతం పలికారు

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్న 3,975 మంది.

-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, నవంబర్ 25(నేటి నిజం ప్రతినిధి) జిల్లాలో ఎన్నికల విధులలో ఉన్న పిఓ, ఏపిఓ, ఓపిఓ లు 3,975 మంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

నారాయణఖేడ్ నియోజకవర్గం లో 873 మంది, అందోల్ నియోజకవర్గం లో 623 మంది, జహీరాబాద్ నియోజకవర్గం లో 788 మంది, సంగారెడ్డి నియోజకవర్గం లో 1263 మంది, పటాన్చెరు లో 428 మంది పోస్టల్ బ్యాలెట్స్ వినియోగించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.

పిల్లల్లో నుమోనియా లక్షణాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-భారతీయ డాక్టర్లు హెచ్చరిక

న్యూఢిల్లీ నవంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: చైనాలో రోజు రోజుకూ హెచ్9ఎన్2 కేసులు పెరుగుతున్నాయి. పిల్లల్లో నుమోనియా లక్షణాల తీవ్రంగా కనిపిస్తున్నాయి. దీంతో చైనాలో కొంత ఆందోళన మొదలైంది. అయితే ఈ నేపథ్యంలో భారతీయ డాక్టర్లు వార్నింగ్ ఇస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ అజయ్ శుక్లా తెలిపారు. రోటీగానే చేసే స్వచ్ఛతను ఫాలో అవ్వాలన్నారు. ఎవరికైనా ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్ సోకితే వాళ్లు తక్షణమే ఇతరులకు దూరంగా ఉండాలని సూచన చేశారు. వైరల్ కేసులు తొందరగా వ్యాపిస్తాయి కాబట్టి, వ్యాధి సోకిన వారికి దూరంగా ఉండాలని డాక్టర్ శుక్లా తెలిపారు.ఢిల్లీలో కాలుష్యం తీవ్రంగా ఉందని, వీలైతే ఎన్95, ఎన్99 మాస్క్‌లను వాడాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ఎప్పటికప్పుడు చేతుల్లో కడుక్కోవాలని, ఆరోగ్యకరమైన విధానాలను పాటించాలని డాక్టర్ శుక్లా తెలిపారు. స్కూల్‌కు వెళ్లే పిల్లల విషయంలో శ్రద్ధగా ఉండాలన్నారు. దగ్గు, జలుబు, జ్వరంలాంటి లక్షణాలు కనిపిస్తే పిల్లల్ని స్కూళ్లకు పంపవద్దు అని సూచించారు. శ్వాసకోస వ్యాధులతో బాధపడుతున్న పిల్లల సంఖ్య చైనాలో పెరుగుతోందని శుక్లా తెలిపారు.చైనాలో పరిస్థితి కొంత డిస్టర్బింగ్‌గా ఉందని, తమకు ఉన్న సమాచారం మేరకు రోజుకు 1200 మంది పిల్లలకు నుమోనియా లక్షణాలు కనిపిస్తున్నాయన్నారు. కోవిడ్, కఠిన లాక్‌డౌన్ వల్ల సాధారణ ప్రజల్లో ఇమ్యూనిటీపై ప్రభావం చూపిందని, దాని వల్లే కేసులుఎక్కువగా కనిపిస్తున్నట్లు చెప్పారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండడం వల్ల కేసులు పెరుగుతున్నట్లు డాక్టర్ శక్లా చెప్పారు.

ఏపీలోని పనిచేస్తున్న తెలంగాణా ఓటర్లకు 30న వేతనంతో కూడిన సెలవు

హైదరాబాద్, నవంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):): తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో ఏపీ ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకున్నది. తెలంగాణలో ఓటర్లుగా ఉండి ఏపీలోని పనిచేస్తున్న వారు ఓటుహక్కు వినియోగించుకునేందుకు 30న వేతనంతో కూడిన సెలవును మంజూరు చేసింది. ఈ మేరకు ఏపీ ఎన్నికల సంఘం సీఈవో ముఖేశ్‌కుమార్ మీనా శుక్రవారం జారీ చేశారు.

కులగణన సర్వేరేపటి తరానికి రాజ్యాంగ హక్కులుకు రక్ష

- ఏపి రాష్ట్ర దాసరి బీసీ కార్పోరేషన్ డైరెక్టర్ రాముద్రి సీతాదేవి

విజయనగరనీ నవంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కేంద్రం లో ప్రదాన మంత్రి మోడీ ఆమోద ప్రతిపాదనతో కులగణన చట్ట ప్రకారం ఏ కులం ఎనీతజనాభా 27/11/23 నునీడి సర్వేకు రాష్ట్ర ప్రభుత్వ పరంగా ముఖ్య మంత్రి కులగణన సర్వే తప్పని సరి అని అసెనీబ్లీ పరంగాచర్చినీచి ఆమోద ముద్రతో శ్రీకారం చుట్టడం హర్షనీయమని ఏపి రాష్ట్ర దాసరి బీసీ కార్పోరేషన్ డైరెక్టర్ రాముద్రి సీతాదేవి పేర్కొన్నారు. దాసరి కుల కుటుంబాలు కు నమస్సులు తో ఇతనీటినీటి కి వచ్చే కులగణన సర్వే కు వచ్చే అధికారులకు సహకరించిమన కులం పేరు పుట్టిన అమ్మ,నాన్న సాక్షిగామన కులాన్ని నిజాయితీ గా చెప్పి మన జనాభా లెక్కల శాతం మన సనీచార (36) జాతులు కులాలులో దాసరి కులం ఒకటిగాసామాజిక, ఆర్థిక,రాజకీయ హక్కులు పొందేందుకు సహకరించాలని రాముద్రి సీతాదేవి విజ్ఞప్తి చేసారు.

మాలోత్ రాందాస్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలి

- కాంగ్రెస్ తోనే సుపరిపాలన సాధ్యం

ఖమ్మం, నవంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): వైరా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ ని అధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కొనిజర్ల మండల నాయకులు,పెద్దమునగాల గ్రామ సర్పంచ్ పరికపల్లి శ్రీనివాస్ శనివారం అభ్యర్థించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే సుపరిపాలన సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ అభ్యర్థులకు పూర్తి మెజార్టీ సంపాదించి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను గడప గడపకు తెలియపరుస్తూ కార్యకర్తలు అందరూ ముందుకు వెళ్లాలని అన్నారు. వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇది ప్రతి కార్యకర్త బాధ్యతని అన్నారు. ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నమ్మి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ముందడుగులు వేసి ఇచ్చిన తెలంగాణను కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు నిజం చేయలేదని వారి కుటుంబ పాలనే నడుస్తున్నదని ధ్వజమెత్తారు. నిజాం నిరంకుశ పరిపాలన చేస్తున్నాడని చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగాలు లేక ఉపాధి కల్పన లేక రోడ్డు మీద పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని వచ్చి మన కన్న కలలు నిజం చేసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు సహకరించి మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేయాలని కోరారు. దేశంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ఈ రెండు పార్టీలు చీకటి ఒప్పందాలు చేసుకొని పరిపాలన సాగిస్తున్నారని వారికి తగిన గుణపాఠం చెప్పే అవకాశం మనకు ఇప్పుడు వచ్చిందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం నేను ఎమ్మెల్యేగా ఉన్నపుడు సదశివాపేట్, సిద్దాపూర్ గ్రామంలో 5 వేల ప్లాట్‌లు ఇచ్చాను- సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి.

సంగారెడ్డి, నవంబర్ 25: (నేటినిజం ప్రతినిధి):కాంగ్రెస్ ప్రభుత్వం నేను ఎమ్మెల్యే గా ఉన్నపుడు సదశివాపేట్, సిద్దాపూర్ గ్రామంలో 5 వేల ప్లాట్ లు ఇచ్చానని నేను ఓడిపోయాక టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చింది , కానీ వారికి పొజిషన్ ఇవ్వలేదని , ఇప్పుడు మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది రాగానే మళ్ళీ ఎవరికైతే జాగలు ఇచ్చానో వారికి పొజిషన్ ఇప్పిస్తానని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గరెడ్డి ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు.

అలాగే వీలైనంత వరకు అక్కడ మిగిలిన జాగాలో మరికొంత మందికి కూడ ప్లాట్ లు ఇప్పిస్తానని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి 9 ఏళ్లు అయినప్పటికీ ఎక్కడ ఇళ్లు కాని ప్లాట్ కాని ఇవ్వలేదని, ఇస్తానన్న డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వకుండా మోసం చేసిందని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇండ్ల జాగా లేని వారికి ప్లాట్ ఇస్తుంది అలాగే ప్లాట్ లు ఉన్నవారికి ఇళ్లు కట్టుకోవడానికి ఎస్సి, ఎస్టీ లకు 6 లక్షలు, మిగితా కుల, మతాల వారికి 5లక్షలు ఇస్తుంని హామీ ఇచ్చారు.

చింతా ప్రభాకర్‌కు మద్దతుగా నాయి బ్రాహ్మణ సంఘం

-ఆత్మీయ సమ్మేళనంలో ఏకగ్రీవ తీర్మాణం.

సంగారెడ్డి నవంబర్ 22 (నేటి నిజం ప్రతినిధి) అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ కు మద్దతు ఇస్తామని నాయి బ్రాహ్మణ సంఘం సంగారెడ్డి అధ్యక్షుడు లక్కారం మాణిక్ ప్రభు అన్నారు. మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని వైఎంఆర్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన నాయి బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం లో నాయి బ్రాహ్మణులు అందరూ కలిసి భారాసా అభ్యర్థి చింతా ప్రభాకర్ కు మద్దతు ఇవ్వాలని తీర్మాణం చేశారు. ఈ సమ్మేలానికి ముఖ్యఅతిథిగా చింతా ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్కారం మాణిక్ ప్రభు మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ కు మద్దతిస్తూ కారు గుర్తుకే ఓటు ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో ఉన్నటువంటి బీసీలకు పూర్తిగా న్యాయం చేయడమే బీఆర్ఎస్ లక్ష్యమని అన్నారు. సంగారెడ్డి భారాస ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు తనను గతంలో ఆశీర్వదించి గెలిపించారని గుర్తు చేశారని, మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తనను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బీరయ్య యాదవ్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు అంటే విట్టలేశ్వరునికే క్షవరం చేసిన చరిత్ర ఉందన్నారు. అశ్విని దేవతల వారసులు నాయి బ్రాహ్మణులు అన్నారు. నాయి బ్రాహ్మణులు లేకుంటే సమాజానికి ఎంతటి ఇబ్బంది ఉంటదో సీఎం కేసీఆర్ ఎన్నో సార్లు అసెంబ్లీ సాక్షిగా ప్రస్తావించారన్నారు. నాయి బ్రాహ్మణుల కుల వృత్తిని కాపాడేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 వేల సెలూన్ లకు సబ్సిడీ విద్యుత్ అందిస్తున్నామని, కుల వృత్తులు ప్రోత్సహిస్తూ మరో వైపు విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామమ్మారు. 12 లక్షల కళ్యాణ లక్ష్మి లబ్ధిదారుల్లో 7 లక్షలు బిసి లబ్ధిదారులు ఉన్నారన్నారు. గతంలో పనిచేసిన ప్రభుత్వాలు బిసిలను, కులవృతులను నిర్లక్షం చేశాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం కుల వృత్తులు ప్రోత్సహిస్తూ.. మరో వైపు విద్యాపరంగా ఎంతో ప్రోత్సాహం అందిస్తుందన్నారు. బిసిలకు 33 శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీలో మొట్ట మొదట తీర్మానం చేసిన నాయకుడు సీఎం కేసీఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి, సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, డా.శ్రీహరి, విజేందర్ రెడ్డి, శివరాజ్ పటేల్, నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు నాగభూషణం, పుండరీకం, చేర్యాల ఆంజనేయులు, శేఖర్, మురారి, వి. అంజయ్య, సత్యం, ప్రభు, యువత యువత గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, అధ్యక్షులు చరణ్, ఉపాధ్యక్షులు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి ఎ.రాము తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలపై 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రభావం- సీపీఐ నేత డి.రాజా

అమరావతి, నవంబర్ 25:రాబోయే పార్లమెంటు ఎన్నికలపై ఇప్పుడు జరిగే 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ప్రభావం చూపుతుందని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. ఏపీ పర్యటనలో పర్యటనలో ఉన్న ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ? బీజేపీ హటావో? దేశ్ బచావో.. అనే నినాదంతో ముందుకెళ్తామన్నారు. ప్రధాని మోడీ ప్రతిపక్షాల మీద తప్పుడు విధానాలు అనుసరిస్తున్నారన్నారు. మిజోరాం, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్, తెలంగాణలలో ఎన్నికలు జరుగుతున్నాయి.. మోడీ పాలనా వైఫల్యాలను ప్రజలు గమనించారని తెలిపారు. పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో మోడీ పాలనా వైఫల్యాలు ప్రతిబింబిస్తాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మైనారిటీల పట్ల బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అసమానతలు ఉన్నాయన్నారు. అన్ని సెక్యులర్ పార్టీలు కలిసి బీజేపీని గద్దె దించాలన్నారు. ఇండియా కూటమి రోజు రోజుకు బలపడుతోందన్న ఆయన.. మోడీ పాలనలో చేసిన పనులన్నీ వైఫల్యాలే? ఆకలితో అలమటిస్తున్న వారు భారతదేశంలో ఎక్కువైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

అదానికి భారతదేశంలో ఉన్న పోర్టులు అప్పజెప్పారని రాజా మండిపడ్డారు. నిరుద్యోగ యువత పెరిగిపోయారు.. వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై ఆయన మాట్లాడుతూ.. కొత్తగూడెంలో జనసమూహం అత్యధికంగా వచ్చారని తెలిపారు. అయితే, సీపీఐ, సీపీఎం ఒకసారి కూర్చొని మాట్లాడుకోవాలని సూచించారు. ఇక, చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నానని.. చంద్రబాబు అరెస్టుపై నిజాలు నెమ్మదిగా బయటకి వస్తాయని వెల్లడించారు.. చంద్రబాబు తనకు దశాబ్దాలుగా పరిచయం ఉందని గుర్తుచేసుకున్నారు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ? దొంగల రాజ్యం ఈ రాష్ట్రంలో నడుస్తోందన్నారు. రాష్ట్రంలో ఇసుక, మద్యం దోపిడీ పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు. 26 జిల్లాల్లో యధేచ్ఛగా వేల కోట్ల రూపాయల ఇసుక దోపిడీ జరుగుతున్నదన్నారు. రకరకాల పేర్లతో మద్యం సొంత బ్రాండ్లు అమ్మిస్తున్నారన్నారు. హైకోర్టు స్పష్టంగా అమరావతి రాజధానిగా అభివృద్ధి చేయాలని చెప్పినా.. వినకుండా సుప్రీంకోర్టుకు వెళ్ళారన్నారు. 450 కోట్ల రూపాయలతో రిషికొండపై ఇల్లు కట్టడానికి అది మీ అబ్బా సొమ్మా అని జగన్ ను ప్రశ్నిస్తున్నామన్నారు. ఇందులో 150 కోట్ల అవినీతి జరిగిందన్నారు. ఉపాధ్యాయులను బెదిరించేందుకు జగన్మోహన్ రెడ్డి చూస్తున్నారన్నారు. ఓటర్ల చేర్పులో చాలా అక్రమాలు జరిగాయన్నారు. ఎన్నికల విధుల్లో టీచర్లను పాల్గొననీయకుండా కుట్ర చేస్తున్నారన్నారు. ఆన్ని రాజకీయ పక్షాలు జగన్ సర్కార్ విధానాలపై ప్రశ్నించాలన్నారు. గవర్నర్ కు దీనిపై ఫిర్యాదు చేస్తామని రామకృష్ణ అన్నారు.

ముస్లింలతో జతకట్టి తెలంగాణకు కెసిఆర్ మోసం -యుపి ముఖ్యమంత్రి అదిత్యనాథ్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): 'టీఆర్ఎస్, కాంగ్రెస్‌తో జతకట్టి ప్రజలను మోసం చేయాలని చూస్తుంది. అధికార పార్టీ కుటుంబ పాలన కొనసాగిస్తూ రాష్ట్రాన్ని దోచుకుంటుంది. తెలంగాణ ప్రజలను ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తూ, ముస్లింలతో జతకట్టి మోసం చేస్తుంది. గత 60 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమం పేరిట పార్టీలు మోసం చేశాయని నీళ్లు, నిధులు నియామకాలు నినాదంతో అధికారంలోకి ప్రజలను మోసం చేసింది. బీఆర్ఎస్ అంటే బ్రష్టా చార్ పార్టీ. ఉత్తరప్రదేశ్‌లో ఆరు సంవత్సరాల క్రితం రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.. ఆ తర్వాత యూపీలో డబల్ ఇంజన్ సర్కార్‌తో ముందుకు వెళ్తున్నాం అని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి అదిత్యనాథ్ యోగి పేర్కొన్నారు..ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన వేములవాడ , కాగజ్ నగర్లో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ, యుపిలో లక్షల మంది నిరోద్యోగులకు ఉద్యోగాలు కల్పించాం. డబల్ ఇంజన్ సర్కార్ అంటే డబల్ స్పీడ్‌తో వెళ్లే ప్రభుత్వనీ. ప్రధానమంత్రి మోడీ నేతృతంలో దేశంలో అందరూ తలెత్తుకునేలా చేసాడని, నయా భారత్ నరేంద్ర మోడీ నాయకత్వంలో ముందుకెళ్తున్నారు. రతదేశంలో అన్ని రంగాల్లో శరవేగంగా ముందుకెళుతున్నామని అది నరేంద్ర మోడీతోనే సాధ్యం. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు చేసింది ఏమీ లేదని, బీజేపీ రైతుల కోసం సామాన్యుల కోసం ఏర్పాటు చేసిన పార్టీ. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ఎజెండా ఒక్కటే. అంటూ మండి పడ్డారు..టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మారి ప్రజలను మోసం చేసిందంటూ . గత పదేళ్ల టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించారు? వేములవాడ వికాసం కోసం గెలిపించాలని, ఈసారి వికాస్ రావుకు అవకాశం ఇవ్వాలని ఓటర్లు కోరారు? అలాగే అయోధ్య రామ మందిరం ప్రారంభానికి అందరూ రావాలని ఆదిత్య నాథ్ వేములవాడ ప్రజలకు పిలుపునిచ్చారు. వచ్చే జనవరిలో అయోధ్యలో రామ మందిరాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు.

కరెంటుపై మరోసారి కాంగ్రెస్ కుట్ర బట్టబయలు.. 24 గంటల కరెంటు అక్కర్లేదన్న కర్ణాటక డిప్యూటీ సీఎం

బెంగళూరు, నవంబర్ 25: కరెంటుపై కాంగ్రెస్ పార్టీ కుట్ర మరోసారి బట్టబయలైంది. వ్యవసాయానికి 24 గంటల కరెంటు అక్కర్లేదని కర్ణాటక డిప్యూటీ సీఎం, కాంగ్రెస్ నేత డీకే శివకుమార్ మతిలేని వ్యాఖ్య చేశారు. రైతులు సాగుచేసే భూమి విస్తీర్ణాన్ని బట్టి 5 గంటలు, 6 గంటలు, ఆఖరికి 7 గంటల కరెంటు సరిపోతదని, అంతకుమించి అవసరమే లేదని ఓ తలాతోక లేని స్టేట్‌మెంట్ ఇచ్చారు. రైతులందరికీ 24 గంటల కరెంటు ఇవ్వాల్సిన అవసరమే లేదని అనాలోచితంగా మాట్లాడారు.

కాగా, కరెంటు గురించి కాంగ్రెస్ నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడటం ఇదే మొదటిసారి కాదు. గతంలో తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కూడా కరెంటుపై తెలివి తక్కువ వాదనే చేశారు. రైతులకు మూడు గంటల కరెంటే చాలన్నారు. మోటార్లకు 10 హెచ్‌పీ మీటర్లు పెట్టుకుంటే గంటకు ఎకరం చొప్పున పారుతుందని, మూడు గంటల కరెంటు సరిపోతుందన్నారు.

కాగా, కాంగ్రెస్ నేతల మతిలేని వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కరెంటు కాటగలిసినట్టేనని డీకే శివకుమార్ వ్యాఖ్యలతో మరోసారి రుజువైందని విమర్శలు గుప్పిస్తున్నారు. నరపడా కరెంటు ఇవ్వకుండా వ్యవసాయాన్ని దండగగా మార్చి, రైతుబంధును ఎత్తేయాలనేది కాంగ్రెస్ కుట్రలా కనిపిస్తోందని దుమ్మెత్తిపోస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి మోసపోవద్దని హెచ్చరిస్తున్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

-జిల్లా కలెక్టర్ రాజర్షి షా
శత శాతం ఉద్యోగులు ఓటింగ్లో పాల్గొనాలి
టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్

ఎన్నికల విధుల్లో ఇబ్బందులు తలెత్తితే దృష్టికి తీసుకురావాలి టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరేందర్ జిల్లాలోని ఉద్యోగులందరూ విధిగా పోస్టల్ బ్యాలెట్లు వినియోగిం చుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో ఆ సంఘం ఆధ్వర్యంలో కర్మ చారి కళ్యాణ్ మిషన్ పేరుతో నిర్వహించిన ఉద్యోగుల ఓటు హక్కు అవగాహన సంక్షేమ సదస్సులో, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఫార్మ్ 12 అప్లై చేసి పోస్టల్ బ్యాలెట్లు రానివారు తమ దృష్టికి తీసుకురావాలని, ఎన్నికల విధులలో ఉన్న ప్రతి ఒక్క ఉద్యోగి తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలని తెలిపారు, పంచాయతీ కార్యదర్శులు ఎన్నికల్లో విధులు నిర్వర్తించే చోటనే, ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో ఉద్యోగులు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ఉద్యోగులు క్రమం తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, శత శాతం ఉద్యోగులు ఓటింగ్ లో పాల్గొనాలని, తద్వారా సమాజంలో మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశం దక్కుతుందన్నారు, అనంతరం టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఏదైనా ఇబ్బంది తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని తద్వారా తాము జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకొని సమస్యలు పరిష్కరిస్తామన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ

కాంగ్రెస్‌ను నమ్మితే.. ఖేల్ ఖతం.. ఎమ్మెల్యే దాసరి

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): 60ఏళ్లు అధికారమిస్తే.. ఏం చేశారు.. ఆరు గ్యారెంటీలంటూ.. వచ్చిన వారు ఇప్పుడేం చేస్తారని.. కాంగ్రెస్‌ను నమ్మితే ఖేల్ ఖతం.. దుకాణ్ బందేనని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి విమర్శించారు.

శనివారం సుల్తానాబాద్ మండలం అల్లీపూర్, రేగడి మద్దికుంట గ్రామాల్లో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని, ప్రజలు మరోసారి నమ్మి ఓట్లు వేస్తారన్నారు.

మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని, పెద్దపల్లిలో సైతం గులాబీ జెండా ఎగురుతుందన్నారు. వారంటీలేని పార్టీ ఆరు గ్యారెంటీలు ఇచ్చినా, 60 గ్యారంటీలు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నారు.

సంక్షేమ పథకాల అమలులో దేశంలోని తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందని, ప్రపంచంలో ఎక్కడా కూడా కేసీఆర్ అందిస్తున్న పథకాలు లేవన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, కేసీఆర్ కిట్టు, జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ వంటివి ఒక్కటి కూడా కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ప్రజలు అండగా నిలవాలని అభ్యర్థించారు.

ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే వెంట జిల్లా రైతు సమితి కో ఆర్డినేటర్ పాల రామారావు, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, మార్కెట్ ఛైర్మెన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు పురం ప్రేమ్‌చందర్ రావు, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజమల్లయ్య, పీఏసీఎస్ ఛైర్మెన్‌లు గడ్డం మహిపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గుర్రాల మల్లేశం, కన్వీనర్‌లు మైలారం నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు క్యాదాసి చంద్రమొగిలి, గరిగంటి కుమార్ బాబు, కల్వల లావణ్య, అన్నేడి మార్కెట్ వైస్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి, సర్పంచ్ వసంత మోహన్ రెడ్డి, ఎంపీటీసీ గడ్డం రాజమణి, ఉపసర్పంచ్ ఆవుల వెంకటేష్, డైరీ ఛైర్మెన్ ఐలయ్య, గ్రామశాఖ అధ్యక్షులు నల్లంగి సదయ్య, బొజ్జ సతీష్, మాజీ సర్పంచ్ రాజ కొమురయ్య, మాజీ ఎంపీటీసీ తాండ్ర తిరుపతి, సురుకొంటి శారద, సీనియర్ నాయకులు గట్టు శ్రీనివాస్, బోయిని శ్రీనివాస్, పెర్క రమేష్, అన్నేడి నిశాంత్ రెడ్డి, నాగరాజు, వడ్లకొండ తిరుపతి, శ్రీనివాస్, వెంకట్రాజు, రమేష్, మానస శ్రావణ్, మంజుల, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కుమారస్వామి, బాలయ్య, గట్టయ్య, బుర్ర రమేష్, తడిగోప్పుల శ్రీనివాస్, యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామ పాలకవర్గం, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, భారత రాష్ట్ర సమితి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర గుండు, అర మీసంతో మైత్రి రాజశేఖర్ వినూత్న ప్రచారం

నిజామాబాద్, నవంబర్ 25: (ప్రభ న్యూస్): తెలంగాణ కోసం ఉద్యమంలో కొట్లాడినోళ్లు బిచ్చగాళ్ళ అయ్యారు? కొట్లాడనోళ్లు.. కోటీశ్వరులయ్యారనీ పూర్తిగా ఉద్యమకారులను విస్మరించారని? ప్రజలకు కనువిప్పు కలగాలని ఎంసీపీఐయూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి మైత్రి రాజశేఖర్ వినూత్నంగా నిరసన చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజశేఖర్ మాట్లాడుతూ? నిజామాబాద్ జిల్లా అంటే ఉద్యమాల గడ్డ అని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందాయని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమంలో అలు పెరగని పోరాటం చేసి, రాష్ట్రాన్ని సాధించుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఉద్యమకారులను, సామాన్య ప్రజలను విస్మరించిందని వాపోయారు. అనాలోచిత విధానాలతో గుండులో గుజ్జు లేకుండా పాలన చేస్తున్న పార్టీల నుంచి అప్రమత్తంగా ఉండాలని అరగుండుతో ప్రచారంతో నిరసన వ్యక్తం చేశానని తెలిపారు.

అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి కాటికి చేరిన శవాల మీద? తినే తిండి మీద జీఎస్టీ పేరుతో దోసుకునే దొంగలు పెట్రోల్ మీద వ్యాట్ తక్కువ చేస్తానడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం 2లక్షల ఉద్యోగాలు ఎక్కడ అని ప్రశ్నించారు. దళితుడిని సీఎం.. దళితులకు 3ఎకరాల భూమి ఎక్కడ అని ప్రశ్నించారు. ఇప్పుడు రూ.400లకే సిలిండర్ ఇస్తా అంటున్నారు. 10ఏళు అధికారంలో ఉండి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా యువత, ప్రజలు కళ్ళుతెరిచి కెమెరా గుర్తు మీద ఓటు వేసి గెలిపించి, అసెంబ్లీకి పంపేందుకు దీవించాలని కోరారు.

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ర్యాలీ

- ర్యాలీ నిర్వహించిన స్మార్ట్ కిడ్జ్ విద్యార్థులు
- స్మార్ట్ కిడ్జ్ లోఓటు అవగాహనర్యాలీ

ఖమ్మం, నవంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల చిన్నారులు శనివారం ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల చిన్నారులు ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ ఫ్లాకార్డులతో ఈ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి చిన్నారులు నిర్వహించిన ఈ ర్యాలీ నగర పురవీధులలో ఓటర్లకు అవగాహన కల్పించేలా ప్రదర్శన జరిపారు. తొలుత పాఠశాల చిన్నారులు ఓటు ఆన్ నవంబర్ 30 అనే అక్షరాల ఆకారంలో కూర్చొని ప్రత్యేక ప్రదర్శన అందరిని విశేషంగా ఆకట్టుకుంది. ఈ ర్యాలీని ప్రారంభించిన పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ... ఓటు వజ్రాయుధమని సమాజ గతిని మార్చే ఆయుధం ఓటు హక్కుకు ఉందన్నారు. ఈ నెల 30న జరిగే ఓట్ల పండుగలో ఓటర్లందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులున్నారు.

యాదవులంతా కేసీఆర్‌కే ఓటు వేయాలి.. ఆలేరు సభలో బడుగుల లింగయ్య పిలుపు

యాదాద్రి భువనగిరి, నవంబర్ 25: యాదవులను ఆర్థికంగా ఎదిగేలా చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కే యాదవులంతా ఓటు వేయాలని రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఆలేరు నియోజకవర్గం పరిధిలోని గుండాల లో నిర్వహించిన యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో లింగయ్య యాదవ్ పాల్గొని ప్రసంగించారు. కలియుగ వైకుంఠ వెంకటేశ్వర స్వామి మొదటి పూజ చేసే భాగ్యం యాదవులకు దక్కిందన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం మనకు ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు. 7 లక్షల కుటుంబాలకు గొర్రెలు పంపిణీ చేసిన ఒకే ఒక్కడు కేసీఆర్ అని స్పష్టం చేశారు. గొంగిడి సునీత కుటుంబం నాయకులుగా చెలామణి కాలేదు.. మీకు సేవకులుగా ఉన్నారని తెలిపారు.

దేవాదుల, బస్వాపూర్ కాలువ నీళ్ళతో మీ కాళ్ళు కడిగే బాధ్యత సునీతది అని లింగయ్య యాదవ్ పేర్కొన్నారు. ఆసరా పెన్షన్లను రూ. 5 వేలకు పెంచబోతున్నాం. రూ. 200 ఉన్న పెన్షన్‌ను రూ. 2 వేలకు పెంచింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. రైతుబంధు కూడా ఎకరాకు రూ. 16 వేలు చేసుకోబోతున్నాం. సౌభాగ్య లక్ష్మి పథకం కింద 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ. 3 వేల చొప్పున అందిస్తామన్నారు. ఇక 3 గంటల కరెంట్ ఇస్తామంటున్న కాంగ్రెస్ కావాలా..? 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కావాల్నా..? అనేది మీరే నిర్ణయించాలన్నారు. కోమటి రెడ్డి బ్రదర్స్ దొంగ బ్రదర్స్.. బీజేపీ పార్టీలోకి తమ్ముడిని పంపి 18 వేల కోట్ల కాంట్రాక్ట్ తీసుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయింది.. ఆలేరులో సునీత గెలవబోతుందని లింగయ్య యాదవ్ స్పష్టం చేశారు.

వయోవృద్ధుని వైద్యానికి వెస్సో ఆర్థిక సహాయం

ఏలూరు నవంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు పట్టణ నివాసి చిట్టూరి సత్యనారాయణ(62) కు వైద్యానికి వెస్సో ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకుంది. చిట్టూరి సత్యనారాయణ వృత్తి రీత్యా కమ్మరి. సరైన ఆదాయం లేక చేస్తున్న వృత్తిని వదులుకుని జీవనోపాధి కొరకు స్వల్ప జీతానికి వాచ్ మాన్ గా పనిచేసే వారు. సత్యనారాయణ గత ఆరు నెలలుగా తీవ్ర యూరిన్ ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్నారు. రోగ తీవ్రత కిడ్నీలపై ప్రభావం చూపడం వలన వైద్యులు మూత్ర విసర్జనకు పైపు అమర్చారు. సమస్యను గుర్తించటానికి ప్రైవేట్ లాబ్స్ లో జరిగే అత్యవసర వైద్య పరీక్షలను సైతం ఆర్థిక ఇబ్బందులతో సత్యనారాయణ వాయిదా వేస్తున్నారు. అనారోగ్యం కారణంగా చేస్తున్న చిరుద్యోగానికి వెళ్ళలేక పోతున్నారు. కొద్ది నెలల నుంచి అద్దె కూడా కట్టలేక పోవటంతో ఇంటి యజమాని అద్దె కొరకు ఒత్తిడి చేస్తున్నారు. వెస్సో గురించి తెలుసుకొని, స్థానిక నాయకులు బొడ్డూరి ప్రసాద్ ద్వారా అత్యవసర వైద్య పరీక్షలు, చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం చేయమని వెస్సోని కోరారు. వెస్సో వారికి గౌరవ దాతల సహకారంతో ?33,400/- అందజేసింది. వెస్సో అధ్యక్షులు బంగారు తాతారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవనోపాధి కోల్పోయి అత్యవసర చికిత్స కొరకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సత్యనారాయణకు సహాయం చేసిన గౌరవ దాతలకు పేరు పేరునా ధన్యవాదములు తెలిపారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనను ఎట్టి పరిస్థితుల్లో సహించేదిలేదు: జిల్లా కలెక్టర్

ఖమ్మం, నవంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన ను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ హెచ్చరించారు. కలెక్టర్ శుక్రవారం అర్ధరాత్రి స్వయంగా నగరంలో విస్తృత తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన నయాబజార్, వెంకటేశ్వర నగర్, బొక్కలగడ్డ, సారధినగర్, గొల్లబజార్, గాంధీచౌక్, చర్చి కాంపౌండ్, తుమ్మలగడ్డ, నిజాంపేట, జడ్పిసెంటర్ లలో అనుమానిత ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. శుక్రవారం నగరంలో 3ఎఫ్ఐఆర్ లు నమోదుచేసినట్లు ఆయన అన్నారు. నగరంలోని కొత్తగూడెం ప్రాంతం ఆర్య కలర్ జిరాక్స్ సెంటర్ వద్ద బీఆర్ఎస్ కార్యకర్త ఓటర్లకు డబ్బులు పంచుతుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ పట్టుకొని, ఖానాపురం హావేలి పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఆయన అన్నారు. కస్బా బజార్ వద్ద బీఆర్ఎస్ కార్యకర్త రూ. 27,900లు, ఓటర్ స్లిప్పులతో పంపిణీకి ఉండగా ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ పట్టుకొని ఖమ్మం 1టౌన్ పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు. ఖమ్మం రైల్వే స్టేషన్ ఎదురుగా పోలీస్ తనిఖీల్లో మహబూబాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొరకు ఓటర్లకు పంపిణీకి తరలిస్తున్న రూ. 8లక్షల 70వేలను సీజ్ చేసి 1టౌన్ లో, కాంగ్రెస్ కార్యకర్తలపై ఖమ్మం 1 టౌన్ లో ఎఫ్ఐఆర్ బుక్ చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 23ఎంసిసి టీములు, 17 ఎస్ఎస్టీ టీములు, 20ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు ఏర్పాటుచేసి 24/7నిరంతర నిఘా పెట్టినట్లు, 12ఇంట్రాస్టేట్, 6ఇంట్రాడిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటుచేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అక్రమ నగదు, మద్యం తరలింపుపై ఉక్కుపాదం మోపుతామని ఆయన అన్నారు. సి విజిల్ యాప్ పై ఓటర్లలో, యువతలో అవగాహన కల్పించి, చైతన్యం తేవాలన్నారు. ఎన్నికల అక్రమాలు దృష్టికి వస్తే, సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని, సి విజిల్ ఎస్పీ ద్వారా ఫిర్యాదుచేస్తే, నిఘా టీమ్ 20నిమిషాల్లో సంఘటన స్థలానికి చేరుకుంటుందని, ఫిర్యాదుదారు వివరాలు బహిర్గతం కావని, 100 నిమిషాల లోపు ఫిర్యాదుపై చర్యలు పూర్తవుతాయని కలెక్టర్ అన్నారు. ఓటర్లు డబ్బు, మద్యం, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాల ని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైనదని, దీనిని నోటుకు అమ్ముకోవద్దని, నైతికతతో ఓటువేసి, సామాజిక బాధ్యత గుర్తెరుగాలని కలెక్టర్ తెలిపారు.

బీజేపీ, కాంగ్రెస్‌ను నమ్మితే భవిష్యత్ అంధకారం : మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, నవంబర్ 24:(నేటినిజం ప్రతినిధి) బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్మితే భవిష్యత్ అంధకారమవుతుందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తపల్లి మండలం బావుపేట గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీగా నియోజకవర్గానికి ఒక్కపైసా తీసుకరాని బండి సంజయ్ హిందూత్వం పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు.

ఎన్నికలు రాగానే మాయ మాటలు చెప్పే సంజయ్‌కు ఈ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా, మంత్రిగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందజేసి ప్రజలకు అందుబాటులో ఉన్నానని చెప్పారు. మరోసారి తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

తెలంగాణ ప్రభుత్వంలో కోట్ల రూపాయల నిధులతో వల్లెల రూపురేఖలు మార్చామని అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు ఓటువేయాలని కోరారు. హైదరాబాద్ సంపదలో వాటా కోసం ఆంధ్రోళ్ల కన్ను పడిందని, బీజేపీ కాంగ్రెస్ రూపంలో ఆంధ్రోళ్లు ఒక్కటయ్యారని ఆరోపించారు.

గుడిసెలోకి దూసుకెళ్లిన కారు.. ఒకరు మృతి

అమరావతి, నవంబర్ 25: ఓ కారు గుడిసెల్లోకి దూసుకెళ్లడంతో ఒకరు మృతిచెందిన ఘటన శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అగళి మండల పరిధిలోని పి బ్యాడిగెర గ్రామాన్ని ఆనుకుని ఉన్న కర్ణాటక బార్డర్ కేంతర్ల హట్టి వద్ద చోటుచేసుకుంది.

హైవే నుంచి వస్తున్న కారు కెన్నార్ల హట్టి వద్ద ఒక గుడిసె లోపలికి దూసుకెళ్లింది. దీంతో గుడిసెలోపల నిద్రిస్తున్న మురళి(20) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. గుడిసెలో నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా కారు గుడిసెలోకి దూసుకెళ్లడంతో ఈ ప్రమాదం నుంచి తండ్రి చంద్రప్ప, శ్రీ రంగప్ప బయటపడినట్లు స్థానికులు తెలిపారు. అగళి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుడిసెలోకి దూసుకెళ్లిన కారు.. ఒకరు మృతి

అమరావతి, నవంబర్ 25: ఓ కారు గుడిసెల్లోకి దూసుకెళ్లడంతో ఒకరు మృతిచెందిన ఘటన శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అగళి మండల పరిధిలోని పి బ్యాడిగెర గ్రామాన్ని ఆనుకుని ఉన్న కర్ణాటక బార్డర్ కేంతర్ల హట్టి వద్ద చోటుచేసుకుంది.

హైవే నుంచి వస్తున్న కారు కెన్నార్ల హట్టి వద్ద ఒక గుడిసె లోపలికి దూసుకెళ్లింది. దీంతో గుడిసెలోపల నిద్రిస్తున్న మురళి(20) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. గుడిసెలో నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా కారు గుడిసెలోకి దూసుకెళ్లడంతో ఈ ప్రమాదం నుంచి తండ్రి చంద్రప్ప, శ్రీ రంగప్ప బయటపడినట్లు స్థానికులు తెలిపారు. అగళి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుడిసెలోకి దూసుకెళ్లిన కారు.. ఒకరు మృతి

అమరావతి, నవంబర్ 25: ఓ కారు గుడిసెల్లోకి దూసుకెళ్లడంతో ఒకరు మృతిచెందిన ఘటన శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అగళి మండల పరిధిలోని పి బ్యాడిగెర గ్రామాన్ని ఆనుకుని ఉన్న కర్ణాటక బార్డర్ కేంతర్ల హట్టి వద్ద ఒక గుడిసె లోపలికి దూసుకెళ్లింది. దీంతో గుడిసెలోపల నిద్రిస్తున్న మురళి(20) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. గుడిసెలో నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా కారు గుడిసెలోకి దూసుకెళ్లడంతో ఈ ప్రమాదం నుంచి తండ్రి చంద్రప్ప, శ్రీ రంగప్ప బయటపడినట్లు స్థానికులు తెలిపారు. అగళి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ బీజేపీ.. ధన్ పాల్

నిజామాబాద్, నవంబర్ 25:ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ బీజేపీ అని ఆ పార్టీ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. కేంద్రంలో అనేక పథకాలు మోడీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు. ఇవాళ నగరంలోని 22వ డివిజన్ లోని మహాలక్ష్మి నగర్ నుంచి బీజేపీ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ మాయ మాటలు నమ్మి యువత మోస పోయిందన్నారు. దళిత ముఖ్యమంత్రి అని చెప్పి మోసం చేసిందన్నారు.

నిరుద్యోగ యువకులకు రూ.3,016 అని చెప్పి బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇలా అన్ని వర్గాల ప్రజలను మోసపూరిత హామీలో మభ్యపెట్టారన్నారు. ఒక్కసారి బీజేపీకి ఓటేయ్యండని ప్రజలను అభ్యర్థించారు. రామ మందిర నిర్మాణం, త్రిబుల్ తలాక్, జన్ ధన్ ఖాతా, ఆయుష్మాన్ భారత్ ఇలా ప్రవేశ పెట్టి పేదలను ఆదుకున్నది బీజేపీ అన్నారు. ఒక్కసారి ఇందూరు నగరంలో బీజేపీకి కూడా భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పంచారెడ్డి లావణ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్, కన్వీనర్ పంచరెడ్డి లింగం ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి, కుమార్, శివ ప్రసాద్, శేఖర్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

పెళ్లి బృందంతో వెళ్తున్న బస్సులో మంటలు.. డ్రైవర్ అలెర్ట్‌తో తప్పిన ముప్పు

చండీగఢ్, నవంబర్ 25: పెళ్లి బృందంతో వెళ్తున్న బస్సులో మంటలు చెలరేగాయి. గమనించిన డ్రైవర్ అప్రమత్తమయ్యాడు. వెంటనే బస్సు నిలిపివేశాడు. పెళ్లి బృందాన్ని అలెర్ట్ చేయడంతో వారు వెంటనే బస్సు నుంచి కిందకు దిగారు. అనంతరం ఆ బస్సు మంటల్లో కాలిపోయింది. పంజాబ్, హర్యానా మధ్య ఉన్న కర్నాల్ జాతీయ రహదారిపై ఈ సంఘటన జరిగింది. సుమారు 17 మందితో కూడిన పెళ్లి బృందం ఢిల్లీలో జరిగిన వివాహ వేడుకకు హాజరైంది. అనంతరం వారంతా బస్సులో తిరిగి కర్నాల్‌కు బయలుదేరారు.

కాగా, శనివారం ఉదయం కర్నాల్ జాతీయ రహదారి వద్దకు చేరుకున్న ఆ బస్సులో పొగలు రావడాన్ని డ్రైవర్ గమనించాడు. వెంటనే బస్సు నిలిపివేసిన అతడు పెళ్లి బృందాన్ని అప్రమత్తం చేశాడు. దీంతో వారంతా బస్సు నుంచి కిందకు దిగారు. అనంతరం ఆ బస్సు మంటల్లో కాలిపోయింది. డ్రైవర్ అలెర్ట్‌తో పెళ్లి బృందానికి ప్రాణాపాయం తప్పింది.

గల్ఫ్ వలసలకు కాంగ్రెస్, బీజేపీలే కారణం : బీఆర్ఎస్ ఎన్ఆర్ఐల ప్రచారం

కోరుట్ల, నవంబర్ 25: కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు గల్ఫ్ దేశాలకు వలసలు వెళ్లారని బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ బెహ్రాన్ అధ్యక్షులు సతీష్ రాదారపు ఆరోపించారు. కోరుట్లలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గల్ఫ్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. గల్ఫ్ కార్మికులకు కనీస వేతనాలు కల్పించాలని ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత కేంద్ర నాయకులను కలిసి విన్నవించారని గుర్తు చేశారు.

ఫిలిపిన్స్ తరహా చట్టలను తీసుకురావాలని విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని వాపోయారు. ఎన్నికల సమయంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అరవింద్ గల్ఫ్ కుటుంబాల మీద కపట ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం మీద అసత్య ప్రచారాలు చేసి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్ఆర్ఐ బీఆర్ఎస్ యూకే ప్రధాన కార్యదర్శి రత్నాకర్ కడుదుల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వల్ల గల్ఫ్ వలసలు చాలా తగ్గాయని పేర్కొన్నారు.

బెహ్రాన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సుమన్ అన్నారం మాట్లాడుతూ భారతీయులకు తక్కువ జీతాలు ఇచ్చినా సరిపోతుందని కేంద్రం గల్ఫ్ దేశాలకు సూచించడం సిగ్గు చేటని అన్నారు. మతపిచ్చి లేపే బీజేపీని చెత్తకుప్పలో పడేయాలని, కాంగ్రెస్ దుష్ప్రచారాలను నమ్మొద్దని కోరారు. సీఎం కేసీఆర్ గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పించడం అభినందనీయమని అన్నారు.

ఈ సందర్భంగా ఎన్ఆర్ఐల పక్షాన సీఎం కు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నామని వెల్లడించారు. కోరుట్ల బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కుమార్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో సతీష్ గొట్టెముక్కల , మారుతీ మ్యాక, సుభాష్ , ప్రహ్లాద కిశోరె , సూర్య గన్నరపు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధిపరంగా వెనుకబడిపోయింది

-తన వాగ్దానాలను నిలుపుకోలేకపోయిన సీఎం కేసీఆర్
-కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్

హైదరాబాద్ నవంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);బీజేపీ పార్టీ అధికారంలో ఉన్న గుజరాత్తో సహా మిగతా అనేక రాష్ట్రాలు అభివృద్ధిలో దూసుకుపోతుంటే, బీఆర్ఎస్ పార్టీ పదేళ్లుగా అధికారంలో ఉన్నా కూడా తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధిపరంగా వెనుకబడిపోయిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రా రాజ్నాథ్ సింగ్ ఆరోపించారు. దేశ ప్రజలకు బీజేపీ ఇచ్చిన హామీలు కాశ్మీర్లో ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం, త్రిబుల్ తలాఖ్ రద్దులను అమలు చేయగలిగామని, కానీ తెలంగాణాలో సీఎం కేసీఆర్ పదేళ్లుగా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మాత్రం నెరవేర్పలేక చతికిల పడ్డారని ధ్వజమెత్తారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ కార్వాన్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీ అమర్సింగ్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ కార్వాన్ నియోజక వర్గంలో రోడ్ షో నిర్వహించారు. ప్రత్యేక వాహనంలో కేంద్రమంత్రి రాజ్నాథ్ సింగ్, అమర్సింగ్ లు ఓటర్లకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. గుడిమల్కాపూర్ చౌరస్తా వద్ద ప్రారంభమైన రోడ్ కార్వాన్ దర్బార్ మైసమ్మ దేవాలయం, మహాంకాళి దేవాలయం, పంచ్బాయీ లావా చౌరస్తా, జియాగూడ మెయిన్ రోడ్డు, భీమ్నగర్ చౌరస్తా, జియాగూడ 2బీ హెచ్కె కాలనీ మీదుగా సంజయ్ నగర్ వరకూ కొనసాగింది. సంజయ్ నగర్లో బహిరంగ సభ నిర్వహించారు. రోడ్ షోలో భాగంగా బీజేపీ నేతలు, కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీ నిర్వహించారు అడుగడుగునా రాజ్నాథ్సింగ్, అమర్సింగ్ రోడ్షోకు ఘనస్వాగతం లభించింది. వేలాది కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో కదిలివస్తున్న ర్యాలీకి గుడిమల్కాపూర్, కార్వాన్, జియాగూడ ప్రాంతాలలో వాడ వాడలా ప్రజలు ప్రత్యేక స్వాగత వేదికలు ఏర్పాటుచేసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజ్నాథ్ సింగ్ మాట్లాడుతూ అమర్సింగ్ను అత్యధిక మెజార్టీతో ఎన్నికల్లో గెలిపించి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. భాజపా కార్వాన్ ఎమ్మెల్యే అభ్యర్థి టి అమర్సింగ్ మాట్లాడుతూ రజాకార్ల పార్టీ మజ్లిస్ తో కుమ్మక్కైన అధికార బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఓట్లు చీల్చి తనను ఓడించి మజ్లిస్ ను గెలిపించేందుకే కార్వాన్లో ఆ పార్టీ తరపున డమ్మీ అభ్యర్థులను నిలిపిందని ఆరోపించారు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ రోడోను దృష్టిలో ఉంచుకొని గుడిమల్కాపూర్, టప్పాచబుత్ర, కుల్సుంపురా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎప్పటి ప్పుడు పరిస్థితులను సమీక్షించారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపుని ఎవరు ఆపలేరు కోరం కనకయ్యని గెలిపించండి

- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం, నవంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు. కాంగ్రెస్ గెలుపును కోరం కనకయ్య గెలుపును ఎవరు ఆపలేరని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని, మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్యశ్రీ, 108, విద్యార్థులకు ఫీజు రీయంబర్స్ మెంట్ లాంటి పథకాలన్నీ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టినవేనని, మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన, అవసరం ఉందని పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపు కొరకు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో ఇంటింటా ఓట్లు అడుగుతూ ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ...బడుగు బలహీన వర్గాల వారు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి కావాలంటే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు నెరవేరాలంటే, కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమవుతుందని, కాంగ్రెస్ పార్టీ ఒక మహాసముద్రం లాంటిదని, కొత్త వాళ్లు పాత వాళ్లు అనే ప్రమేయం లేకుండా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రయత్నం చేయాలని, వారం కనకయ్య గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడు మేకల మల్లికార్జునరావు, వార్డ్ మెంబర్లు భానోత్ లక్ష్మ, తొండల ముత్తయ్య, మాజీ సర్పంచ్ బానోత్ నరసింహనాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాటిబండ్ల ప్రసాద్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు భూక్య నాగేంద్రబాబు, చల్ల మల్లయ్య, దేరంగుల తిరపయ్య, రాయల నాగ శంకర్, బత్తుల ఉపేందర్, చల్ల నాగేశ్వరరావు, తురక బిక్షం, జక్కంపూడి వెంకటేశ్వర్లు, దొడ్డ వేణు, గుండ్ల చిరంజీవి, చల్ల వీరన్న, భానోత్ వీరనాగులు, బానోత్ రాము, బండి ఉపేందర్, శీలపాక ఉపేందర్, చల్ల వీరన్న, తిరుమల కొండ బాబు, మంద రవి, బానోత్ కస్తూరి బాయి, మేకల సుకన్య, డ్వాక్రా మహిళా సంఘం తదితరులు పాల్గొన్నారు.

ఉత్తరప్రదేశ్‌లోని మథురా నగరంలో సాధ్వి మీరాబాయి జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 25 ఉత్తరప్రదేశ్‌లోని మథురలో ఇవాళ సాధ్వి మీరాబాయి 525వ జయంతి వార్షికోత్సవంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాల్గొన్నారు. అలాగే ఆమె గౌరవార్థం స్మారక తపాలా బిళ్లతోపాటు నాణాన్ని ఆయన ఆవిష్కరించారు. వేడుకల్లో భాగంగా అక్కడ ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను, సాంస్కృతిక కార్యక్రమాన్ని తిలకించారు. సాధ్వి మీరాబాయి నృత్యరూపం ఏడాది పొడవునా నిర్వహించే ఉత్సవాలు ఈ కార్యక్రమాలతో ప్రారంభమయ్యాయి.

ఈ సందర్భంగా మాట్లాడుతూ- బ్రజ్ భూమిలో ఇక్కడి ప్రజల్లో ఒకడుగా వేడుకల్లో పాల్గొనడంపై ప్రధాని హర్షం వ్యక్తం చేయడం తోపాటు భక్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ గడ్డకుగల దైవిక ప్రాధాన్యాన్ని స్మరిస్తూ ఘన నివాళి అర్పించారు. శ్రీకృష్ణ భగవానుడి తోపాటు రాధారాణి, మీరాబాయి సహా బ్రజ్‌లోని సాధువులందరికీ వందనం చేశారు. మథుర నుంచి పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీమతి హేమామాలిని ఈ ప్రాంత ప్రగతి కోసం చేసిన కృషిని ప్రధాని ప్రశంసించారు. అంతేకాకుండా శ్రీకృష్ణుని ఆరాధనలో ఆమె తాదాత్మ్యం చెందారని పేర్కొన్నారు.

గుజరాత్‌తో కృష్ణ భగవానునికి, మీరాబాయికిగల సంబంధాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ- ఈ నేపథ్యంలో నేటి తన మథురానగర సందర్శన మరింత ప్రత్యేకంగా మారిందని ప్రధాని వ్యాఖ్యానించారు. "మథురానగరి కన్నయ్య గుజరాత్ సందర్శించాక ద్వారకాధీశునిగా రూపాంతరం చెందారు" అని ప్రధాని భక్తిభావనతో ఉటంకించారు. ఇక రాజస్థాన్ గడ్డపై జన్మించి మథురానగరి ప్రాంగణాలను తన ప్రేమ భావనతో ముంచెత్తిన సాధ్వి మీరాబాయి తన జీవిత చరమాంకాన్ని ద్వారకలో గడిపారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో విస్తరించిన బ్రజ్ సందర్శనకు వచ్చినపుడు గుజరాత్ ప్రజలు దాన్ని ద్వారకాధీశుని ఆశీర్వాదానికి ఒక అవకాశంగా పరిగణిస్తారని ఆయన నొక్కిచెప్పారు. కాగా, వారణాసి నుంచి పార్లమెంటుకు ఎన్నికైన తాను 2014 నుంచి ఉత్తరప్రదేశ్ ప్రజల్లో ఒకడినయ్యానని శ్రీ మోదీ అన్నారు.

సాధ్వి మీరాబాయి 525వ జయంతి కేవలం ఒక వార్షికోత్సవం కాదని ప్రధాని పేర్కొన్నారు. ఈ మేరకు "ఇది భారతీయ ప్రేమాస్పద సంస్కృతి-సంప్రదాయాల వేడుక. నరనారాయణ, జీవాత్మ-పరమాత్మ, భక్తుడు-దేవుడు ఒకటేననే తాదాత్మ్య భావనను చాటే ఉత్సవం" అని అభివర్ణించారు.

సాధ్వి మీరాబాయిని శౌర్యపరాక్రమాలు, త్యాగానికి మారుపేరైన రాజస్థాన్ గడ్డపై జన్మించిన స్త్రీమూర్తిగా ప్రధాని గుర్తుచేశారు. అలాగే 84 'కోసుల'లో విస్తరించిన బ్రజ్ మండలం ఉత్తరప్రదేశ్-రాజస్థాన్ రాష్ట్రాలు రెండింటిలోనూ అంతర్భాగంగా ఉండటాన్ని ఎత్తి చూపారు. "భారతీయ భక్తి-ఆధ్యాత్మికతల చైతన్యాన్ని మీరాబాయి ఇనుమడింపజేశారు. ఆమె స్మారకార్థం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం భారతీయ భక్తి సంప్రదాయంతోపాటు శౌర్యపరా క్రమాలు, త్యాగాలను కూడా మనకు గుర్తు చేస్తుంది. ఎందుకంటే- రాజస్థాన్ ప్రజలు భారత సంస్కృతి-చైతన్యాల పరిరక్షణలో ఒక ప్రాకారంలా దృఢంగా నిలిచారు" అని ఆయన ప్రశంసించారు. ప్రధానమంత్రి తన ప్రసంగం కొనసాగిస్తూ- "భారతదేశం యుగయుగాలుగా నారీశక్తికి అంకితం చేయబడింది" అని వ్యాఖ్యానించారు. బ్రజ్ వాసులకన్నా ఈ వాస్తవం చక్కగా తెలిసినవారు మరెవరూ ఉండరన్నారు. కన్నయ్య నడయాడిన గడ్డలో ప్రతి స్వాగతం... ప్రతి ప్రసంగం... ప్రతి సత్కారం.. "రాధే రాధే" అంటూ మొదలవుతుందని పేర్కొన్నారు. "రాధ పేరును ముందు జోడిస్తే కృష్ణ నామానికి సంపూర్ణత సిద్ధిస్తుంది" శ్రీ మోదీ నొక్కిచెప్పారు. దేశ నిర్మాణంలో, సమాజ ప్రగతి పథాన్ని సుగమం చేయడంలో మహిళలు పోషించే కీలక పాత్రకు ఈ ఆదర్శాలే ప్రాతిపదికలని ఆయన పేర్కొన్నారు. ఇందుకు మీరాబాయిని ఒక చక్కటి ఉదాహరణగా పేర్కొంటూ- ఆమె రచించిన ఒక ద్విపదను ఉటంకించి... 'భూమ్యాకాశాల నడుమ ప్రతిదీ ఆ పరమాత్మలో లీనం కావాల్సిందే' అన్నది అందులోని సందేశమని వివరించారు.

ఒక మహిళలోని అంతర్గత శక్తి యావత్ ప్రపంచానికి మార్గనిర్దేశం చేయగలదని మీరాబాయి తనకెదురైన కష్ట సమయాల్లో ప్రస్ఫుటం చేశారని ప్రధాని చెప్పారు. పండిత రవిదాస్ ఆమె గురువు కాగా, సాధ్వి మీరాబాయి స్వయంగా గొప్ప సంఘసంస్కర్త అని చెప్పారు. ఆమె రచించిన కవితలు ఈనాటికీ మనకు మార్గనిర్దేశం చేస్తాయని ఆయన అన్నారు. మూస ధోరణిలో కొట్టుకుపోకుండా మనవైన విలువలకు కట్టుబడి ఉండాలని ఆమె ప్రబోధించారని గుర్తుచేశారు.

ఈ సందర్భంగా మొక్కవోని భారతీయ స్ఫూర్తిని ప్రధాని మోదీ నొక్కిచెప్పారు. భారతీయ చైతన్యం దాడికి గురైనప్పుడు లేదా బలహీనపడినప్పుడల్లా దేశంలోని కొన్ని ప్రాంతాల్లో రగిలే ఆధ్యాత్మిక శక్తి ఆ పరిస్థితులను చక్కదిద్దడానికి నాయకత్వం వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆ విధంగా నాయకత్వం వహించిన వారిలో కొందరు ప్రసిద్ధులు వీరులు కాగా, మరికొందరు సాధువులుగా మారారని గుర్తుచేశారు. ఈ మేరకు కొన్ని ఉదాహరణలిస్తూ- ఆళ్వార్లు, నయనార్లు, రామానుజాచార్య వంటివారు దక్షిణ భారతానికి చెందినవారని పేర్కొన్నారు. అలాగే తులసీదాసు, కబీర్ దాసు, రవిదాసు, సూరదాసు ఉత్తర భారత వాసులని తెలిపారు. ఇక పంజాబ్ నుంచి గురు నానక్ దేవ్, తూర్పు భారతంలోని బెంగాల్ నుంచి చైతన్య మహాప్రభు, పశ్చిమ భారతంలో గుజరాత్ నుంచి నరసింహ మెహతా, మహారాష్ట్ర నుంచి తుకారాం, నామ్‌దేవ్ వంటివారు ప్రజానీకానికి మార్గదర్శులుగా నిలిచారని పేర్కొన్నారు. వారు త్యాగనిరతికి బాటలు వరచి, భారతదేశాన్ని తీర్చిదిద్దారని ప్రధాని తెలిపారు. ఆయా సాధువుల భాష-సంస్కృతి పరస్పరం భిన్నమే అయినా, వారి ప్రబోధం మాత్రమే ఒకటేనని, తమ భక్తి-జ్ఞానంతో దేశమంతటా ఆధ్యాత్మిక వెలుగులు నింపారని పేర్కొన్నారు.

"దేశం నలుమూలలా సాగిన 'భక్తి ఉద్యమం' ప్రవాహానికి మథురానగరం సంగమ స్థానంగా నిలిచింది" అని ప్రధానమంత్రి అన్నారు. ఈ సందర్భంగా మాలుక్ దాస్, మహాప్రభు వల్లభచార్య, చైతన్య మహాప్రభు, స్వామి హరిదాస్, స్వామి హిత హరివంశ మహాప్రభు వంటి సాధువులు, పండితులను ఉదాహరించారు. వీరంతా భరతజాతిలో నవ చైతన్యం నింపారని చెబుతూ- "ఈ భక్తి యజ్ఞం ఇప్పుడు శ్రీకృష్ణ భగవానుని ఆశీర్వాదంతో ముందుకు సాగుతోంది" అని చెప్పారు.

మోదీతోనే మేము - బీసీ రాజ్యాధికార సమితి

-తెలంగాణాలో బీసీ సీఎం కావాల్సిందే ,బీజేపీకి మద్దతు
- దాసు సురేష్ - అధ్యక్షులు

హైదరాబాద్ నవంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తామన్న ప్రధాని మోదీకి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ శనివారం హైదర్ గూడలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ప్రకటించారు. ప్రధాన పార్టీలన్నింటి కంటే ఎక్కువగా బీసీలకు 36 సీట్లు ఇవ్వడమే కాక, అధికారంలోకి వస్తే బీసీనే ముఖ్యమంత్రి చేస్తామన్న బిజెపిని గెలిపించాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి పదేళ్లయినా సామాజిక తెలంగాణ, ప్రజాస్వామిక తెలంగాణ సాకారం కాలేదన్నారు. సకల జనులకు, సబ్బండ వర్గాలకు పాలనలో భాగస్వామ్యం నేటికీ అందని ద్రాక్ష లాగానే మిగిలిందన్నారు. తెచ్చుకున్న తెలంగాణ లో బీసీలకు అన్యాయమే జరిగిందని వాపోయారు. చట్టసభల్లో అడుగుపెట్టినప్పుడే బీసీల తలరాతలు మారుతాయి అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ అడుగుజాడల్లో బీసీ రాజ్యాధికారాన్ని తెచ్చుకుందామని దాసు సురేష్ పిలుపునిచ్చారు. ప్రధాని మోదీని ఇటీవల కలిసినప్పుడు ఈ సమస్యల గురించి వివరించామని ఆయన సావధానంగా విన్నారని తెలిపారు. ఢిల్లీకి రావాలని ప్రధాని మోదీ సూచించినట్లు దాసు సురేష్ చెప్పారు. రేపటినుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తమ జిల్లా, నియోజకవర్గ నాయకులను కలుస్తూ ఉమ్మడి పది జిల్లాలలో సభలు సమావేశాలు నిర్వహిస్తామని, బీజేపీ అభ్యర్థుల గెలుపుకు మద్దతుగా నిలుస్తామన్నారు.. మీడియా సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారు పద్మావతి, కార్యదర్శి మిర్యాల శ్రీలత, రాష్ట్ర కమిటీ సభ్యులు బలరాం, రాష్ట్ర యువజన కన్వీనర్ మడత కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గోవాలో, ఇఫ్ఫి 54లో విజయ్ సేతుపతి, కుష్బు సుందర్‌తో ముఖాముఖి

న్యూఢిల్లీ, నవంబర్ 25గోవాలోని కళ అకాడమీలో జరుగుతున్న 54వ 'ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా' (ఇఫ్ఫి) వేడుకల్లో భాగంగా, ప్రముఖ నటీనటులు విజయ్ సేతుపతి, కుష్బూ సుందర్ ఒక ముఖాముఖి కార్యక్రమంలో ('ఇన్-కానర్వేషన్') పాల్గొన్నారు. వారి సినీ ప్రయాణంలోని అనుభవాలు, అభిప్రాయాలను పంచుకున్నారు.

భారతీయ చలనచిత్ర పరిశ్రమలోని నైపుణ్యం ఉన్న నటుల్లో విజయ్ సేతుపతి ఒకరు. 50కి పైగా సినిమాల్లో నటించారు. ఆయన ప్రధాన పాత్ర పోషించిన మొదటి సినిమా 'సీను రామసామీస్ తెన్మెర్కు పరువుకాట్రు' మూడు జాతీయ పురస్కారాలు గెలుచుకుంది.

తన నటనా కౌశలం, సినీ ప్రయాణం గురించి మాట్లాడిన విజయ్ సేతుపతి "నాకు తెలియదని నాకు తెలుసు" అని అన్నారు. ఎంచుకున్న పాత్రల కోసం తన సన్నద్ధత గురించి వివరిస్తూ, చలనచిత్ర ప్రముఖులతో చర్చలు, వాదనల నుంచి నేర్చుకుంటానని వెల్లడించారు.

వివిధ పాత్రల ద్వారా తనకు వచ్చిన గుర్తింపు గురించిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ, ప్రేక్షకులు సినిమాలోని నటుడి కంటే కథ, పాత్రలకే ఆకర్షితులవుతున్నారని విజయ్ సేతుపతి చెప్పారు. నటన గురించి మాట్లాడుతూ, మనస్సుకు స్వేచ్ఛ ఇవ్వాలని అన్నారు. నటనకు ఒక సూత్రమంటూ అంటూ ఏమీ ఉండదని, ఆ పాత్రలో జీవించడం ద్వారా పూర్తిగా లీనమైపోవాలని వివరించారు.

తనకు జాతీయ పురస్కారం తెచ్చిపెట్టిన 'సూపర్ డీలక్స్' చిత్రంలో తాను పోషించిన లింగమార్పిడి పాత్రను వివరిస్తూ, లింగమార్పిడి వ్యక్తులు నిజ జీవితంలో ఎదుర్కొనే సమస్యలను ఎలుగెత్తి చాటడానికి మిస్టర్ సేతుపతి ప్రయత్నించాడని చెప్పారు.

నేర్చుకోవాలన్న తపన, స్ఫూర్తిని సజీవంగా కొనసాగించాల్సిన అవసరాన్ని సేతుపతి స్పష్టం చేశారు.

విలన్ పాత్రలు ఎందుకు చేస్తున్నారని అడిగితే, మిస్టర్ సేతుపతి నిర్దిష్ట పాత్రలకే పరిమితం కాకూడదన్న తన కోరికను వ్యక్తం చేశారు. కథను బట్టి వివిధ రకాల పాత్రల్లో నటించాల్సిన ప్రాముఖ్యతను అతను వివరించారు.

ఇఫ్ఫిలో 'ఇన్-కానర్వేషన్', 'మాస్టర్ క్లాస్' కార్యక్రమాలను సత్యజిత్ రే ఫిల్మ్ డ టెలివిజన్ ఇన్స్టిట్యూట్ (ఎస్ఆర్ఎఫ్‌టీఐ) నిర్వహించింది.

ప్రజాభిమానమే..పక్కా గెలిపిస్తుంది

-అంబర్ పేట బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్

హైదరాబాద్ నవంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); అంబర్ పేట ప్రజల అభిమానమే తనను తిరిగి గెలిపిస్తుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం నాడు ఆయన నల్లకుంట డివిజన్ న్యూ ఇందిరానగర్ బాగ్ అంబర్పేట్ డివిజన్ వాటర్ వర్క్స్ ఆఫీసు పరిసర ప్రాంతాల్లో ప్రచార యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజకీయాలకతీతంగా అంబర్ పేట్ సెగ్మెంట్లో అన్ని సమస్యలు పరిష్కరించామని, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత దక్కిందని అందుకే తిరుగులేని ప్రజాభిమానంతో పక్కాగా విజయం సాధించబోతున్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార పాదయాత్ర లో ఎక్కడికెళ్ళినా జనాల నుండి మంచి స్పందన లభిస్తోందని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారమే కాకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేసిన తనను గెలిపిస్తామని ప్రజలే ఎదురొచ్చి చెబుతున్నారని ప్రజాభిమానంతో పక్కా గెలుస్తానని ప్రతిపక్షాల చెడు ప్రచారాలకు అంబర్పేటలో తావు లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మార్పు వస్తుంది..కాంగ్రెస్ గెలుస్తుంది

- సూర్యాపేట ప్రజాభిమానం..నాగేలుపుకు సోపానం
-మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి

సూర్యాపేట నవంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ హవా నడుస్తుందని మాజీమంత్రి సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి రామిరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు అయినా సూర్యాపేట పట్టణంలోని 7,24, 25, 26,41,42,44,45, 48, వార్డులలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిజెపి బీఆర్ఎస్ లకు అన్ని దారులు మూసుకోపోయినట్లు చివరి నిమిషంలో ఎన్ని కుట్రలో కువెక్తులు పనినా ఎన్ని వందల కోట్లు పంపకం చేసిన కచ్చితంగా రాష్ట్రంలో మార్పు వస్తుందని కాంగ్రెస్ గెలిచి తీరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. విద్యార్థుల యువకుల ఆత్మబలిదానాలు చూసి తట్టుకోలేక సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే ప్రజా ఆకాంక్షల్ని తుంగలో తొక్కి పది సంవత్సరాలు సొంత ఆస్తులు పెంచుకోవడం పైనే కెసిఆర్ ఆయన అనుచర గణం దృష్టి సారించిందని అందుకే ప్రజా సంఘాలు ఉద్యమ నేతలు బడుగు బలహీన వర్గాలన్నీ టిఆర్ఎస్ కు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని వారి మద్దతుతో తెలంగాణలో కాంగ్రెస్ గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విహారయాత్ర

-హైదరాబాద్‌లోని వండర్‌లాను సందర్శించిన విద్యార్థులు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణం లో ని కిడ్స్ కాన్వెంట్ స్కూల్ విద్యార్థులు ,ఉపాధ్యాయులు విహారాయాత్ర లో బాగముగా హైదరాబాద్ లో ని వండర్ లా ను సందర్శించారు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి వినోదం కోసం ఈ విహారయాత్రలు ఉపయోగపడుతాయ్ అని ప్రిన్సిపాల్ ధరక్షన్ వసుపియ అన్నారు ఈ కార్యక్రమములో ఆనందంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు రోజు అంత గడిపారు ఈ కార్యక్రమము లో కరస్పాండెంట్ నరాల దేవేందర్,ప్రిన్సిపాల్ ధరక్షన్ వసుపియ,వ్యాయమ ఉపాధ్యాయుడు చేకుర్తి నవీన్ ,ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకుడు

ఖమ్మం, నవంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ ఆధ్వర్యంలో స్థానిక రఘునాథపాలెం మండలం,వేపకుంట్ల గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండి నాగేశ్వరరావు మాజీ మంత్రి, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మలనాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాగేంద్ర నాయక్, అర్వికట్ల సుధీర్, అర్వికట్ల ప్రేమ్ కుమార్, వుప్పేర్ల రామయ్య, తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరుణాకర్‌ను పరామర్శించిన బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ..

ఖమ్మం, నవంబర్ 25:(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నగరంలో వైఎస్సార్ నగర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త వైఎస్ఆర్ కాలనీ విసనేపల్లి కరుణాకర్ ప్రమాదవశాత్తు కింద పడి గాయపడి మమత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కరుణాకర్ ను ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ కలిసి పరామర్శించారు. వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖర్చుతో నిమిత్తం లేకుండా ఉచితంగా అన్ని వైద్య చికిత్సలు నిర్వహించాలని ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. పూర్తిగా కొలుకునే వరకు మంచి వైద్యం అందించాలని త్వరగా కోలుకుని సాధారణ స్థితికి రావాలని ఆకాంక్షించారు. వారి వెంట కాటా సత్యనారాయణ బాబ్జీ, బీఆర్ఎస్ నాయకులు గొల్లపూడి రాం ప్రసాద్, మోహన్, వీరేందర్ తదితరులు ఉన్నారు.

రాజ్యాంగ దినోత్సవం - హక్కులు బాధ్యతలు

26, నవంబర్ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా

భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామం :

ఆంగ్లేయులు వాణిజ్యం కోసం దేశంలో అడుగుపెట్టి, అస్తవ్యస్తంగా ఉన్న భారతదేశ పరిస్థితులను ఆకళింపు చేసుకొని అదే అదనుగా భారతదేశాన్ని క్రమక్రమంగా ఆక్రమించుకోవడం దేశ ప్రజలపై ఆధిపత్యంతో 18వ శతాబ్ది చివరకు దేశంలోని చాలా భాగాన్ని తమ పరిపాలన క్రిందకు, కొన్ని రాజ్యాలను తమ ఆధీనంలోకి తీసుకోని. 19వ శతాబ్ది తొలినాటికి వారి ఆధిపత్యం పూర్తిగా స్థిరపడిపోయింది. 1858 వరకూ భారత దేశ సార్వభౌమునిగా మొఘల్ పరిపాలకులే ఉన్నపటికీ 19వ శతాబ్ది తొలినాళ్ళ నుంచే వారి గౌరవాన్ని తగ్గిస్తూ వచ్చారు. అది గమనించిన భారతీయులు 1857లో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంతో భారత సిపాయిలు, రాజులు ఓడిపోగా, 1858లో బ్రిటీష్ రాణి భారత సామ్రాజ్యధినేత్రి కావడంతో భారతదేశం బ్రిటీష్ పాలనలోకి రావడంతో భారతీయులను పెట్టడం మనదేశాన్ని ఆక్రమించుకోవడమే కాక మన ప్రజలను బానిసలుగా చూస్తూ చిత్రహింసలకు గురిచేయడంతో మహాత్మాగాంధీ నాయకత్వంలో ఐకమత్యంతో బ్రిటీష్ పాలన నుంచి విముక్తి కోసం భారతదేశం స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహానుభావులు అందరు కలిసికట్టుగా స్వాతంత్ర్య సంగ్రామభేరి మ్రోగించిన సమరయోధులు ప్రణాళికా బద్ధంగా అంచెలంచెలుగా, జరిపిన ఉద్యమ పోరాటాలతో. దేశానికి 1947 ఆగస్టు 14న అర్ధరాత్రి సమయంలో స్వాతంత్ర్యం రావడం, 1947 ఆగష్టు 15వ తేదిన సాధించిన స్వాత్రంత్ర్యానికి ఆనవాలుగా, ఆనాటి మొట్టమొదటి భారత ప్రధాని ఎర్రకోటపై జాతీయ జండాని ఎగరవేయడంతో దేశంయావత్తు ప్రజలంతా స్వాతంత్ర్యం సాధించుకున్న ఆనందంతో అంబరాన్నంటే సంబరాలు జరపుకోవడం. ఆ తదనంతరం భారతదేశ ప్రజలకోసం ప్రజలతో ప్రజాస్వామ్యయుతంగా ప్రజలందరి భాగస్వామ్యం ఉండేవిధంగా అనువైన భారత రాజ్యంగాన్ని రుపొంధించుకోవడం.... కాగా గతంలోకి వెళితే....

రాజ్యాంగ దినోత్సవం ప్రస్తావన:

అంగ్లేయుల పాలన నుంఛి భారత దేశానికి 15 ఆగస్టు 1947 స్వాతంత్ర్యం సాధించిన తదనంతరం మన దేశంలో నివసించే ప్రజలకు అనువైనదిగా రూపొందించే రాజ్యాంగ రచనకు ఏ విధంగా పరిపాలించుకోవాలో నిర్ణయించడానికి ఒక రాజ్యాంగ సభ ఏర్పడింది. ఈ సభలో జవహర్ లాల్ నెహ్రూ, డా.బి.ఆర్ .అంబేద్కర్, శ్రీ అల్లాడి కృష్ణ స్వామి అయ్యర్ వంటి అనేకమంది న్యాయశాస్త్రవేత్తలు, మొట్టమొదటి రాష్రపతి డా. రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సమావేశమై రాజ్యాంగాన్ని రూపొందించారు. డా. బి. అర్. అంబేద్కర్. భారత రాజ్యాంగ ప్రతిని రూపొందించిన రాజ్యాంగ కమిటీకి అంబేద్కర్ అధ్యక్షుడిగా వ్యవహరించారు. రాజ్యాంగ రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారు. నిరక్షరాస్యత, మూడ నమ్మకాలు, వారి ఆచార వ్యవహారాలు, ప్రధానంగా అనేక రకాల జాతులు,కులాలు, మతాలకు చెందిన వారున్న భారతదేశంలో ఆనాటి పరిస్థితుల కనుగుణంగా ప్రపంచంలోని అనేక దేశాలలో పర్యటించి వారి రాజ్యాంగాలను పరిశీలించి మన దేశంలో ఉన్నజీవన ప్రమాణాలను బేరీజు వేసుకుని భారతదేశ ప్రజలకు అనువైన విధంగా లౌకిక రాజ్యంగా, రూపొందించి మన దేశాన్ని ఏ విధంగా పరిపాలించుకోవాలో నిర్ణయించడానికి ఒక రాజ్యాంగ సభ ఏర్పడింది. 1949 నవంబర్ 26న భారతదేశం... అంటే భారత రాజ్యాంగ అసెంబ్లీ.. రాజ్యాంగాన్ని స్వీకరించింది. ప్రతి సంవత్సరం నవంబర్ 26న.. రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటోంది. దీన్నే సంవిధాన్ దివస్ అని కూడా అంటారు. ఇదే రోజును జాతీయ చట్ట దినోత్సవం గా కూడా జరుపుకోవడం ఆనవాయితీ. ఆ తర్వాత 1950 జనవరి 26 నుంచి భారతదేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చింది ఐతే.. ఆగస్ట్, 15న స్వాతంత్ర్య దినోత్సవం, జనవరి, 26న గణతంత్ర దినోత్సవాలకు మాత్రమే దేశ ప్రజలు పాల్గొని ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. నవంబర్, 26న రాజ్యాంగ దినోత్సవం గురించి భారత రాజ్యాంగ ప్రతిని రూపొందించిన రాజ్యాంగ కమిటీకి అంబేద్కర్ అధ్యక్షుడిగాను, రాజ్యాంగ రూపకల్పనలో ఆయన పోషించిన కీలకపాత్ర ను గుర్తించిన భారత ప్రభుత్వం 2015 అక్టోబర్, 11న ముంబైలో సమానత్వ జ్ఞాపిక దగ్గర డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పునాది రాయి వేస్తూ భారత ప్రధాన మంత్రి రాజ్యాంగ దినోత్సవ ప్రకటన చేశారు. అలా 2015 నుంచి ఏటా నవంబర్, 26న రాజ్యాంగ దినోత్సవం జరుగుతోంది. రాజ్యాంగ దినోత్సవం భారత రాజ్యాంగ సభ ఆమోదించిన సందర్భాన్ని పురస్కరించుకుని 2015 కేంద్ర ప్రభుత్వం నవంబర్, 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. నాటినుండి 26, నవంబర్ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవలసిన ఆవశ్యకత, రాజ్యాంగంలో పొందుపరిచిన ఉన్నత విలువలను, ప్రజలకుగల హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవలసిన రోజుగా భావి భారత బాలలకు ప్రతి ఏడాది ఎప్పటికప్పుడు తెలియపరచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

రాజ్యాంగ దినోత్సవం యొక్క సంక్షిప్త చరిత్ర :

సుదీర్ఘకాలం పరాయి పాలనలో ఉన్న భారతావని ఎందరో మహాత్ములు, గొప్ప వ్యక్తుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు, 15న స్వాతంత్ర్య భారతంగా అవతరించింది. మరో రెండేళ్ల తర్వాత దేశానికి ఒక రాజ్యాంగం సిద్ధమయ్యింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి ఎంతో మంది మేధావులు దాదాపు మూడేళ్ల పాటు శ్రమించి రాజ్యాంగ రూపకల్పన చేశారు. అందుకే ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలపై విద్యార్థుల్లో అవగాహనను పెంచడానికి రాజ్యాంగ దినోత్సవం జరుపుతున్నాం.

ప్రధానాంశాలు:

-నవంబరు 26, 1949లో రాజ్యాంగం ఆమోదం
-అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తింపు
-రచనా కమిటీకి అధ్యక్షత వహించిన అంబేద్కర్

దాదాపు 200 ఏళ్లు బ్రిటిషర్ల పాలనలో దోపిడీకి గురై అస్తవ్యస్తమైన భారతావనిని.. స్వాతంత్ర అనంతరం ఏకతాటిపైకి నడిపించడంలో మన రాజ్యాంగం కీలక భూమిక పోషించింది. 1947లో స్వాతంత్రం లభించిన రెండేళ్ల తర్వాత రాజ్యాంగాన్ని 1949 నవంబరు, 26 నాటి రాజ్యాంగ పరిషత్‌లో ఆమోదించి, స్వీకరించారు. అనంతరం 1950 జనవరి 26 గణతంత్రదినోత్సవం నుంచి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది. అప్పటి నుంచి భారత్ గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించింది. 1946 కేబినెట్ ప్రణాళిక ప్రకారం భారత రాజ్యాంగ సభ ద్వారా భారత రాజ్యాంగం రూపొందించబడింది. మొదటి సమావేశం 9, డిసెంబర్ 1946న జరిగింది, ఇక్కడ ప్రణాళిక ప్రతిపాదించబడింది మరియు డాక్టర్ సచీంద్రనాథ్ సిన్హా అసెంబ్లీకి తాత్కాలిక అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. భారతదేశ తొలి రాష్ట్రపతి అయిన డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 1946 డిసెంబర్ 11న అసెంబ్లీకి శాశ్వత ఛైర్మన్‌గా నియమితులయ్యారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి అసెంబ్లీ ముసాయిదా కమిటీతో పాటు 13 మంది సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను కమిటీకి చైర్మన్‌గా నియమించారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి అపారమైన కృషి, ఖచ్చితత్వం, ఖచ్చితమైన పరిశోధన మరియు దాదాపు మూడు సంవత్సరాలు పట్టింది. 395 ఆర్టికల్స్, 22 భాగాలు మరియు 12 షెడ్యూళ్లతో, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యంత పొడవైన లిఖిత రాజ్యాంగం. భారత రాజ్యాంగంలోని ఆసక్తికరమైన అంశం ఏమిటంటే అది ముద్రించబడలేదు. బదులుగా అది హిందీ మరియు ఇంగ్లీషులో చేతితో వ్రాయబడింది మరియు కాలిగ్రాఫ్ చేయబడింది. ఆచార్య నందలాల్ బోస్ మార్గదర్శకత్వం, పర్యవేక్షణలో శాంతినికేతన్ కళాకారులు రాజ్యాంగాన్ని రూపొందించారు. ప్రేమ్ బిహారీ నారాయణ్ రైజాదా రాజ్యాంగాన్ని చేతితో వ్రాసిన ప్రముఖ కాలిగ్రాఫర్. ఇక, రాజ్యాంగం రూపొందించిన నవంబర్, 26ని గుర్తించుకోవలసిన ఆవశ్యకతను 1979లో అప్పటి సుప్రీంకోర్టు న్యాయవాదుల సంఘ అధ్యక్షులు ఎల్.ఎమ్. సింఘ్వీకి వచ్చింది. దీంతో నవంబరు 26న న్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని తీర్మానించడంతో జాతీయ న్యాయదినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది.

భారత రాజ్యాంగ పితామహుడు :

డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్‌ను భారత రాజ్యాంగ పితామహుడిగా పిలుస్తారు. రాజ్యాంగ పరిషత్‌లో రాజ్యాంగం యొక్క తుది ముసాయిదాను ప్రవేశపెట్టిన అప్పటి న్యాయమంత్రి. రాజ్యాంగాన్ని ఆమోదించుకొని ఈ ఏడాది నవంబరు, 26కు 73 ఏళు పూర్తవుతోంది. వేల సంవత్సరాల నాగరికత కలిగిన భారతావనికి ఈ ఏడు దశాబ్దాలు పెద్ద విషయం కాదు కానీ, పరాయి పాలన నుంచి విముక్తి పొంది, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా, ఒక లిఖిత రాజ్యాంగం కలిగి ఉన్న దేశంగా మనకు ఎంతో గర్వకారణం. ఆంగ్లేయులు దేశం విడిచి వెళ్లిపోయేందుకు సిద్ధమయ్యారని తెలిసిన తరువాత రాజ్యాంగ రచనకి సన్నాహాలు జరిగాయి. ఇందుకోసం రాజ్యాంగ సభను ఏర్పాటుచేశారు. ఇందులో 15 మంది మహిళలతోపాటు 299 మందిని సభ్యులుగా నియమించారు. బీ.ఎన్.రావు రాజ్యాంగ సలహాదారుగా నియమితులయ్యారు. ఈ సభ తొలి సమావేశం 1946 డిసెంబర్ 9న జరిగింది. రాజ్యాంగ రచనకు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టింది. మొత్తం 299 సభ్యులుండగా తుది ప్రతిమీద మాత్రం 284 మంది సంతకం చేశారు.

రాజ్యాంగ దినోత్సవ వేడుకలు :

రాజ్యాంగ దినోత్సవం రోజున పాఠశాలలు, విద్యా సంస్థల్లో అంబేద్కర్ జీవితంలోని ముఖ్య ఘట్టాలను తెలిసేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పేద బడుగు వర్గాల కోసం అంబేద్కర్ ఎంతగానో శ్రమించారన్న విషయం. అంబేద్కర్ ఆనాటి అంటరానితనమనే జాడ్యంతో అయన బాల్యంలో విద్యాభ్యాసం కొరకు పడ్డకష్టాలు తదనంతరం పట్టుదలగా కష్టపడి ఎలా విద్యని అభ్యసించడమే కాక, భారతదేశ ప్రజల కొరకు భారత రాజ్యాంగం రూపొందించే స్థాయికి ఎదిగిన అంబేద్కర్ కృషి పట్టుదలను విద్యార్థి ప్రతి ఒక్కరిలోనూ ప్రేరణ కలిగించడం తథ్యం.

భారత రాజ్యాంగం హక్కులు బాధ్యతలు:

భారత రాజ్యాంగం భారతదేశ యావత్ ప్రజలందరి కోసం, ప్రజలందరికి భాగస్వామ్యం ఉండే విధంగా రూపొందించిన గ్రంధంగా పేర్కొనవచ్చు. ఈ గ్రంధంలో పేర్కొన్న అంశాలు.... కుల, మత, లింగ వర్ణ వివక్ష లేకుండా ప్రజలందరికీ ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో కల్పించారు. అలాగే ప్రతి పౌరుడు దేశసేవకు, దేశాభివృద్ధికి పాటుపడేలా బాధ్యతలను కలిగి ఉండాలని పొందుపరిచారు. ప్రతి ఏటా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవడమే కాదు, ఎందరో మహానుభావులు ఎన్నో సంవత్సరాలు, అనేక దేశాలు పర్యటించి, భారతదేశంలో జీవించే భారతీయుల ఉత్తమ స్థితి గతుల కోసం రచించిన ఉద్గ్రంధం. భారతదేశంలో నివసించే ప్రజలకు సౌకర్యవంతంగా జీవించడానికి అనువైన ఉన్నత ప్రమాణాలతో కూడిన "ఒక భగవత్ గీత" భారత రాజ్యాంగం లో పొందుపరిచిన అంశాలు, అధికారంలో ఉన్న ప్రభుత్వాలకు ప్రజల జీవనవిధానంలో వారు కలిగివున్న హక్కులకు భంగం కలిగించని రీతిలో బాధ్యతాయుతమైన పరిపాలన అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ప్రజలు, వారి హక్కులకు భంగం కలిగినప్పుడు పోలీసు వ్యవస్థ, న్యాయవ్యవస్థను ఆశ్రయించి పరిష్కరించుకోవచ్చును అనే విషయం తెలుసుకునేందుకు తరగతి గదిలో ఉతీర్ణత మార్కుల కోసం బట్టీపట్టడమే కాకుండా ఏ సబ్జెక్టులో ఉన్న విద్యార్థి అయినా తరచుగా భారత రాజ్యాంగాన్ని, చదివి తెలుసుకోవాలి. భారత రాజ్యాంగం విధి విధానాలు భవిష్యత్ సారధులైన ప్రతి విద్యార్థి, ఆకళింపు చేసుకుని ముందుకు పోవడం ద్వారా సమాజం వికాసవంతమై పరిఢవిల్లుతుందనడంలో కించిత్తు సందేహం లేదు. అదేవిధంగా యువతీయువకులైన విద్యార్థులారా..! 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదుచేసుకోవాలి. కొత్త ఓటర్లకు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు భారత రాజ్యాంగం అవకాశం కల్పిస్తోంది. మీకు భారత రాజ్యాంగం కల్పిస్తున్న విధులు, అధికారాలు, స్థానిక సంస్థలు, ఎన్నికలు మొదలైన విషయాలను నిర్వచించింది. పౌరులకు, భారత రాజకీయ వ్యవస్థకు సంబంధించి కింది వాటిని సూత్రీకరించింది :ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ, బలమైన కేంద్రంతో కూడిన సమాఖ్య వ్యవస్థ, ప్రాథమిక విధులు, భారత రాజ్యాంగం - ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలు, ద్విసభా విధానం, భాషలు శ్రీజీనిణబీజీణవబ, వెనుకబడిన సామాజిక వర్గాలు, న్యాయం - సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం, స్వేచ్ఛ - ఆలోచనా స్వేచ్ఛ, భావప్రకటన స్వేచ్ఛ, మతావలంబన స్వేచ్ఛ, సమానత్వం - హోదాలోను, అవకాశాలలోను సమానత్వం, సౌభ్రాతృత్వం - వ్యక్తి గౌరవం పట్ల నిష్ఠ, దేశ సమైక్యత సమగ్రతల పట్ల నిష్ఠ. భారత రాజ్యాంగంలో పైన పెర్కొనబడిన అంశాలన్నింటిని విద్యార్థులైన నేటి యువతీయువకులు క్షుణంగా పరిశీలించి ప్రజాస్వామ్యానికి ఓటే పునాది. ఓటు హక్కే పదునైన అస్త్రంగా మలుచుకొని మీ ప్రాంతంలో మీకు మేలైన సేవలందించే రాజకీయపార్టీ నాయకుల్ని ఎన్నుకోవడం శ్రేయస్కరం. ఓటు హక్కును వినియోగించుకున్న పౌరునికి ప్రజా ప్రతినిధుల్ని ప్రశ్నించే హక్కు అధికారం ఆధిపత్యం కలిగి మీ ప్రాంతానికి కావలసిన అవసరాలు, సౌకర్యం సమకూర్చుకోగలిగే సమర్థత ను కలిగి ఉంటారు. విద్యార్థులైన యువతి యువకుల్లారా మేలుకోండి. రాబోయే భవిష్యత్ మీది, భారత పౌరులైన మీరంతా పోలింగ్ రోజును సెలవు దినంగా కాక, విచక్షణతో ఓటు హక్కును వినియో ఓగిం చుకోవడం అత్యవసరం. తద్వారా ప్రజాస్వామ్యయుతంగా పాలననందించే వారిని ఎన్నుకోవడం భారత రాజ్యాంగం మన కందించిన వరం. ఓటు హక్కును సద్వి నియోగ పరచుకోవడం మన కనీస ధర్మం.

జై భారత్ - జై హింద్

-శారద శృంగేరి
9490 26 1119

35వ ప్రపంచ ఎల్పీజీ అసోసియేషన్ ఫోరమ్‌లో ఇండియన్ ఆయిల్

హైదరాబాద్, నవంబర్ 25: 35వ ప్రపంచ ఎల్పీజీ అసోసియేషన్ ఫోరమ్ ఇటీవల రోమ్ నగరంలో జరిగింది. ఈ ఈవెంట్ లో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ (మార్కెటింగ్) వీ సతీష్ కుమార్ ఎల్‌పీజీ రంగంలో ప్రపంచ నాయకత్వానికి కార్పొరేషన్ తమ నిబద్ధతను చాటుకుంది. 'జస్ట్ ఎనర్జీ' థీమ్‌తో ఇది నిర్వహించారు. 125 పైగా ఎక్కువ దేశాల నుంచి 300 కంపెనీలు ఇందులో పాల్గొన్నాయి. ఎల్పీజీ పరిశ్రమలో సానుకూల మార్పును తీసుకురావడానికి ఇండియన్ ఆయిల్ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ శ్రీకాంత్ మాధవ్ వైద్య వరుసగా రెండు పర్యాయాలు వరల్డ్ ఎల్‌పీజీ అసోసియేషన్ (డబ్ల్యుఎల్‌పీజీఏ) అధ్యక్షుడిగా ప్రతిష్టాత్మకమైన పదవిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీ సతీష్ కుమార్ ఎల్పీజీ పరిశ్రమకు సంబంధించిన కీలకమైన విషయాలపై అమూల్యమైన అంతర్దృష్టులను పంచుకున్నారు. గ్లోబల్ ఎనర్జీ సీఈవోలు, ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్‌తో పాటు ఎల్పీజీ స్వచ్ఛమైన, పర్యావరణ అనుకూల ఇంధన ఎంపికగా చెప్పారు. కుమార్ కార్బన్ ఎల్పీజీ పాత్రను హైలైట్ చేశారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఊహించిన విధంగా ప్రతి ఇంటికి వంట గ్యాస్ అందించాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి ఉజ్వల యోజన విజయంపై వీ సతీష్ కుమార్ దృష్టిని ఆకర్షించారు. ఇండియన్ ఆయిల్‌తో సహా ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంఎలు) సమిష్టిగా 100 మిలియన్లకు పైగా ఎల్పీజీ కనెక్షన్‌లను జారీ చేశాయని, ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో, ఇండోర్ కాలుష్యాన్ని తగ్గించడంలో సాధించిన విజయాన్ని చెప్పారు. 'గ్లోబల్ బయో ఫ్యూయల్ అలయన్స్' అప్‌డేట్‌లను కూడా పంచుకున్నారు. ఇండియన్ ఆయిల్ చురుగ్గా అభివృద్ధి చేస్తున్న గ్రీన్ రెన్యూవబుల్స్‌పై అంతర్దృష్టులను అందించారు.

ఢిల్లీలో ఈనెల 28, 29, 30 తేదీల్లో..

అతిపెద్ద ఫార్మాస్యూటికల్ ఇండియా ఎక్స్‌పో

-150 పైగా దేశాల నుంచి 45 వేల మంది రాక

హైదరాబాద్, నవంబర్ 25: దక్షిణాసియాలో అతిపెద్ద ఫార్మాస్యూటికల్ పరిశ్రమ ఈవెంట్‌గా సీపీహెచ్ ఐ, పీఎంఈసీ ఇండియా ఎక్స్‌పో ఈ నెల 28,29,30వ తేదీల్లో ఢిల్లీలోని గ్రేటర్ నోయిడాలో నిర్వహించనున్నట్లు ఇన్‌ఫార్మా మార్కెట్స్ మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ యోగేష్ ముద్రాస్ తెలిపారు. విజ్ఞానం, సాంకేతికత, మార్కెట్ అవకాశాలతో సహా పరిశ్రమలోని వివిధ అంశాలను అనుసంధానించే మార్కెట్ ప్లేస్‌గా ఈ ఎక్స్‌పో పని చేయాలని లక్ష్యంగా ఉందన్నారు. సీపీహెచ్ఐ, పీఎంఈఎస్ 1500 మంది ప్రదర్శనకారులకు ఆతిథ్యం ఇవ్వనుందన్నారు. ఈ మూడు రోజుల ఈవెంట్‌లో 150 పైగా దేశాల నుంచి 45 వేల కంటే ఎక్కువ మంది సందర్శకులు రానున్నారని పేర్కొన్నారు. ఇది హై-ర్యాంకింగ్ ఫార్మాస్యూటికల్ ఎగ్జిక్యూటివ్‌లు, కొనుగోలుదారులు, ప్రొక్యూర్‌మెంట్ మేనేజర్‌లు, కాంట్రాక్ట్ తయారీదారులు, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్‌లు, నేషనల్, స్టేట్ రెగ్యులేటరీ బోర్డ్‌లు, విధాన రూపకర్తలతో నేరుగా నిమగ్నమయ్యే అవకాశాన్ని అందిస్తుందని తెలిపారు. భారతదేశంలోని ఆర్థిక అనిశ్చితులు, దేశీయ వాణిజ్య సవాళ్లను పరిష్కరించడానికి వ్యాపారాన్ని నిర్వహించడానికి వినూత్న పరిష్కారాలను అన్వేషించడానికి ఈ ఎక్స్‌పో ఒక వేదికగా పని చేస్తోందన్నారు. ఈ ఈవెంట్ భారతదేశం ఔషధ యంత్రాలు, సాంకేతికతను ముందుకు తీసుకెళ్లడంలో కీలకమైన సాంకేతిక పురోగతిని తెలియజేస్తుందని తెలిపారు. గణనీయ విస్తరణ అంచున ఉన్న భారతీయ ఔషధ పరిశ్రమ, 2028 నాటికి 102.7 బిలియన్ల డాలర్లు (రూ. 8.5 లక్షల కోట్లు) మార్కెట్ విలువను 13 శాతం అంచనా వేసిన సీఏజీఆర్ చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఎగ్జిబిటర్లలో డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ లిమిటెడ్, బయోకాన్ లిమిటెడ్, గ్లెన్‌మార్క్ లైఫ్‌సైన్సెస్ లిమిటెడ్, హెటెరో ల్యాబ్స్ లిమిటెడ్ అనేక ఇతర సంస్థలు ఉన్నాయన్నారు. వీరు ఏఐ నాణ్యత, నియంత్రణ, తాజా సాంకేతికత, అధునాతన డ్రగ్ డెలివరీ సిస్టమ్‌లు, ఫార్మాస్యూటికల్ ప్యాకేజింగ్ ఆవిష్కరణ లు, భాగస్వామ్యాలను ప్రోత్సహించడం తదితర ప్రదర్శిసారని తెలిపారు. 2023లో భారతీయ ఫార్మా పరిశ్రమ 'రైజ్ అండ్ రైజ్ ఆఫ్ ఇండియా'ని అనుభవిస్తోందన్నారు. ఇది ఒక సంపూర్ణ సమ్మేళనమన్నారు. భారతదేశంలో పరిశ్రమ 2024 నాటికి 65 బిలియన్ల డాలర్లు, 2030 నాటికి 130 బిలియన్ల డాలర్లను అధిగమించేందుకు సిద్ధంగా ఉందన్నారు. వ్యాక్సిన్ తయారీ పవర్‌హౌస్, ప్రపంచ వ్యాక్సిన్ డిమాండ్‌లో 60 శాతం పైగా సరఫరా చేయడం ద్వారా భారతదేశం ముందుందన్నారు.

ఎన్‌బయో యొక్క ప్రపంచంలోని అత్యంత వేగవంతమైన క్లాస్ : ఆటోక్లేవ్‌లతో స్టెరిలైజేషన్ మరియు ఇన్ఫెక్షన్ నియంత్రణను మెరుగుపరుస్తోన్న తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్

హైదరాబాద్, నవంబర్ 25:ఎన్ ఓబయో గ్రూప్ ంఉ గ్రూప్ ఎజి ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన క్లాస్ బి ఆటోక్లేవ్‌లను ప్రవేశపెట్టడంతో తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ తమ ఇన్‌ఫెక్షన్ నియంత్రణ మరియు శానిటైజేషన్ ప్రోటోకాల్‌లను విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగా ఉన్నాయి. మెడికల్ ఆటోక్లేవ్ స్టెరిలైజేషన్ టెక్నాలజీలో గ్లోబల్ లీడర్ అయిన ఎన్‌బయో గ్రూప్ ంఉ, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలలో అధునాతన స్టెరిలైజేషన్ పద్ధతుల యొక్క క్లిష్టమైన అవసరాన్ని పరిష్కరించడానికి దక్షిణ భారతదేశంలో తమ కార్యకలాపాలను విస్తరిస్తోంది.బెమెఎ ఆయోగ్ ద్వారా భారతదేశంలో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న మూడవ రాష్ట్రంగా గుర్తించబడటంతో పాటుగా, ముఖ్య మైన ఆరోగ్య సంరక్షణ మైలురాళ్ళు ఉన్నప్పటికీ, తెలంగాణా ఆసుపత్రిలో సంక్రమించే ఇన్ఫెక్షన్‌లతో సవాళ్లను ఎదుర్కొంటోంది. ప్రతిస్పందనగా, ప్రభుత్వం నెలవారీ అంటువ్యాధుల నియంత్రణ సమీక్షలను ప్రారంభించింది. తెలంగాణ ఆరోగ్య శాఖ తాజా వార్షిక నివేదిక ప్రకారం, రాష్ట్రంలోని 300 ఆసుపత్రులలో 10 మాత్రమే యాంత్రిక లాండ్రీ వ్యవస్థను కలిగి ఉన్నాయి మరియు 204 సౌకర్యాలు మాత్రమే నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ ధృవీకరణను కలిగి ఉన్నాయి.బోర్డ్ మెంబర్ ఉ గ్లోబల్ బిజినెస్ హెడ్ శ్రీమతి కరోలినా మట్రాకా మరియు ఎన్‌బయో గ్రూప్ ంఉ బిజినెస్ హెడ్ ఆఫ్ ఇండియా శ్రీ ప్రశాంత్ ఆరెర్ మాట్లాడుతూ "ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు మాకు ప్రాధా న్య త రాష్ట్రాలు . అతి తక్కువ వ్యవధి లో, మేము కాంపాక్ట్ పోర్టబుల్ ఫీచ ర్‌తో సహా మా అత్యాధునిక ఉత్పత్తులు విస్తృత శ్రేణికి సులభంగా అందు బాటులో ఉండేలా చూసుకుంటూ, ప్రధాన భారతీయ మెట్రో నగరాల్లో బలమైన ఉనికిని ఏర్పరచుకున్నాము" అని అన్నారు

మళ్లీ అధికారంలోకి వస్తాం..అభివృద్ధిని మరింత కొనసాగిస్తాం

-సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ ధీమా

సికింద్రాబాద్ నవంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);వివిధ కుల సంఘాలు, స్థానిక సంక్షేమ సంఘాలు సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి, డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ కు మద్దతుగా ముందుకు వస్తున్నాయి. స్వచ్ఛంధంగా ఆయా సంఘాల నేతలు సమావేశాలు నిర్వహిస్తూ తమ ఏకగ్రీవ మద్దతు తీర్మానాలను అందిస్తున్నారు. ఈ క్రమంలోనే శనివారం వివిధ సంఘాల ప్రతినిధులు డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తో సమావేశయ్యారు. తమ బేషరతు మద్దతును ప్రకటించారు.ర్యాలీ గా తరలివచ్చిన ఎం ఆర్ పీ ఎస్ నేతలు సికింద్రాబాద్ నియోజకవర్గం ఎం ఆర్ పీ ఎస్ సీనియర్ నేత, మాజీ ఇంచార్జ్ నందారం సీతారాం, సీనియర్ నాయకులు సాయినాద్ ల నేతృత్వంలో సితాఫలమండీ నుంచి పెద్ద సంఖ్యలో ఎంఆర్పీ ఎస్, ఎం ఎస్ పీ నేతలు శనివారం సికింద్రాబాద్ లోని పద్మారావు గౌడ్ నివాసానికి ర్యాలీ గా వచ్చి తమ మద్దతును ప్రకటించారు. నందారం సీతారం ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ ఆద్వర్యంలో బీ ఆర్ ఎస్ లో చేరుతున్నట్లు ప్రకటించారు. నేతలు ఎం.లత, మహేశ్వర్, సరళ, మేఘన, సిద్దార్థ, మనోహర్ తదితరలు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వారికి పద్మారావు గౌడ్ స్వాగతం పలికి తమ పార్టీలో చేర్చుకున్నారు. కార్యక్రమంలో సాయినాద్ తో పాటు బీ ఆర్ ఎస్ యువ నేత రామేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా నిరంతరం ప్రజల వెంటే నేలుస్తున్నామని అందరి కష్ట సుఖాల్లో భాగస్వామ్యం అవుతున్నామని తెలిపారు. కేవలం ఎన్నికల ముందే వచ్చే పార్టీలు, వ్యక్తుల పట్ల అప్రమత్తగా ఉండాలని అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజా సంక్షేమమే తన ఏకైక ఎజెండాగా వ్యవహరిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగించే పథకాలను బీ ఆర్ ఎస్ ప్రభుత్వం విజయవంతంగా అమలు జరుపుతోందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ వీరభద్ర కుల సంఘ, మేరు కులసంఘం, బీ ఆర్ ఎస్ లో చేరిన ముదిరాజ్ సంఘం నేతలు,సంజీవపురం లో ముదిరాజ్